మే - 2025

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పుత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| అందమైన అబద్ధం | కె.ఇ. రాజేంద్ర | 07 |
| మధ్యకాలము | హన్నాకృప డెస్క్ | 08 |
| నీ సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 09 |
| శ్రీమతి రత్నకుమారి | సాక్ష్యము | 10 |
| మదర్‌తెరీసా | వై. ప్రసాద్‌రావు | 15 |
| దేవుని సేవ | హన్నాకృప డెస్క్ | 17 |
| సమాప్తమైనది | డా॥ సుష్మ, నెల్లూరు | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| మారిన శత్రువు | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-05 | | 24 |




**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**
B.A.,B.L.,


**చందా వివరాలు :**
**సంవత్సర చందా రూ. 350/-**
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-


**చిరునామా :**
ఎడిటర్, హన్నాకృప
పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లాపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
సెల్ : 9440217726


**బ్యాంకు అకౌంటు వివరాలు :**
A/c Name: **K. Emmanial Rajendra**
A/c No.: **10957294340**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890



# సంపాదకీయం.... మనుష్యులను నమ్ముకొనవద్దు

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

సృష్టి ఆరంభంలోనే సాతాను హవ్వను మోసగించింది. దేవుని మాట వినకుండా సాతానుచే మోసగించబడి మంచిచెడ్డల తెలివినిచ్చుచెట్టు పండు తినడం ద్వారా మనిషిలోకి అవ లక్షణాలన్నీ ప్రవేశించాయి. అబద్ధం, దొంగతనం, నరహత్య, వ్యభిచారం, మోసగించడ మనేవి మనుష్యుల నరనరాల్లో జీర్ణించుకుపోయాయి. తన స్వార్థంకోసం మనిషి ఎంతకైనా తెగిస్తాడు. 'నేను మోసపోయాను', 'నన్ను మోసం చేశారు' అనే మాటలు మనం తరచు వింటుంటాము. ఇదంతా మనుష్యుల మధ్య జరిగేది. ఒక మనిషి ఇంకొక మనిషిని నమ్మి నప్పుడు మోసపోవడం సహజం. ఎదుటి వారిని తన అవసరాల కోసం, తన స్వార్థంకోసం, మభ్యపెట్టి, మాయమాటలు చెప్పి, మంచిగా నటించి, ఉపయోగించుకొని, అవసరం తీరిన తరువాత ఆ మనిషిని పట్టించుకోకపోవడం, వదిలేయడం మోసం చేయడం అవుతుంది. మోసపోయిన వారు అనేక సందర్భాలలో ఆత్మహత్యలు కూడా చేసుకుంటుంటారు. అలా మోసం చేసే మనుష్యుల కోసం తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటారే తప్ప దేవుని దగ్గరకు రారు. మనుష్యులను నమ్మి సర్వం పోగొట్టుకుంటే తప్ప దేవుడు గుర్తుకు రాడు. మనుష్యుల మీద ఆధారపడి, వారిని నమ్మినప్పుడు గుర్తుకు రాని దేవుడు వారి ద్వారా మోసపోయినప్పుడు మాత్రం వెంటనే గుర్తుకొస్తాడు. దేవున్ని కూడా తమ స్వార్థానికి వాడుకొని మోసం చేయాలనుకుంటారు. దేవున్ని హృదయపూర్వకంగా ప్రేమించకుండా, ఏదో తన అవసరాలకో, కష్టం పోగొట్టుకోడానికో, నష్టం పూడ్చుకోడానికో ఆయన ద్వారా లబ్ధి పొందాలనే దురుద్దేశ్యంతో ఆయనను మోసపుచ్చాలని చూస్తే అది ఎప్పటికీ జరగదు. *"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీ.6:7).* మనం దేవున్ని నమ్మకుండా మనుష్యులను నమ్ముతున్నాము కాబట్టే మోసపోవడమనే పంటను కోస్తున్నాము. అయితే నమ్మదగిన దేవున్ని హృదయపూర్వకంగా నమ్మితే మనుష్యుల ద్వారా మోసగింప బడకుండా దేవుడు కాపాడతాడు. మనిషిని తన స్వరూపంతో, తన పోలికె చొప్పున చేశాడంటేనే దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడో అర్థం చేసుకోవచ్చు. సృష్టి మొత్తాన్ని నోటి మాటతో చేసిన దేవుడు మనిషిని మాత్రం తన స్వహస్తాలతో చేశాడు. చేతితో తాకటం ద్వారా తన ప్రేమని చూపించాడు. తన నోటిలో నుండి నరుని నాసికారంధ్రములలోకి జీవవాయువును ఊదాడు. దేవుడు మనిషిని ఎంతగా ప్రేమించాడో ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి? *"చూడుము నా యరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను"* అని యెషయా 49:16లో చెప్పిన దేవున్ని లెక్క చేయకుండా, మనుష్యులను నమ్ముకొని, వారి మీద ఆధారపడి మోసపోవడం, అష్టకష్టాలుపడటం, బాధపడటం, ఏడవడం అది స్వయంకృతాపరాధమే. మనకి మేలు చేసే దేవున్ని నమ్మకుండా, ఆయన మీద ఆధారపడకుండా మనకి కీడు చేసే మనిషిని నమ్మడం అవివేకం, అమాయకత్వం. నిన్ను ప్రేమించి, నీకోసం సమస్తము చేసిన దేవున్ని నమ్మటం, ఆయన మీద ఆధారపడటం నీకు సురక్షితం. మరి నీవు దేవున్ని నమ్మి ఆయన దగ్గరకు రావడానికి సిద్ధమా?

**- కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 10957294340**

# జఫ్నత్పనేహు



**(యోసేపు జీవిత చరిత్ర)**

**- కొడవటికంటి**

ఆసెనతు అద్దం ముందు నిలుచుంది. ఆ ప్రదేశానికి ఆమె ఇంతకు ముందు నిషిద్ధం అనుకునేది. పోతీఫెర తృప్తిగా నిట్టూర్చాడు. భార్యాభర్తలు ఒక్కసారిగా బిడ్డవైపు చూసి, ఒకరి ముఖాలు ఒకరు సంతోషంగా చూసుకున్నారు. "ఆసెనత్" అన్నాడు. తల త్రిప్పి తండ్రి వైపు చూసింది. ఇంతకు ముందు రెండు సంవత్సరాల నుండి ఈమె రోగి అని ఎవరూ అనుకోరు. కాని ఎక్కువసేపు నిలబడటానికి వీలులేదు. శరీరంలో కొంచెం అయినా శక్తిలేదు. ఇది మానసిక ఉత్సాహమే!

"అమ్మా!" అంటూ దగ్గరకు వచ్చి, చిన్నబిడ్డని పట్టు కొనినట్లుగా పొదవి పట్టుకొని మంచం దగ్గరకి నడిపించి "విశ్రాంతి తీసుకో. అన్నీ మంచిగానే జరుగుతాయి. ఆ ఓను దయవలన..." అంటూ ఆగిపోయాడు. "ఆ దేవుని దయ వలన" అంటూ తనకు తెలిసిన క్రొత్త దేవుని తలచు కున్నాడు. "అంతా నీ మంచికే జరుగుతుంది" అంటుంటే, తల్లి పండ్లరసం అందించింది. ఆసెనతు ఆ పాత్ర తన తల్లి చేతిలో నుండి తీసుకొని తన తండ్రి నోటికి అందించింది. నా తండ్రి ఈ రెండు సంవత్సరాలు తన కొరకు ఎంతగా తల్లడిల్లిపోయాడో అనుకుంటూ కన్నీరు కార్చింది. తన పిచ్చివల్ల నా తల్లిదండ్రులు కూడా ఇబ్బంది పడ్డారని తన తండ్రిని, తల్లిని తలచుకొనే కొలది ఆమె గుండె చెరువయ్యింది. ఇక ఎన్నటికి తండ్రిని దుఃఖపెట్టను అనుకుంటూ, కట్టలు తెగిన కన్నీటిని తుడుచుకోకుండానే తన తండ్రికి పండ్లరసం కొంచెం త్రాగించి, తనూ త్రాగింది. ఇప్పుడు కొంచెం అలసట అనిపించింది. నిద్రపోవాలనే కోరిక ఎన్నడూ లేనిది ఇప్పుడు కలిగింది. తల్లి చేతికి పాత్ర అందించి, దిండు మీదకి తీరికగా, ఒరిగి కళ్ళు మూసు కుంది. పోతీఫెర కుమార్తెను తృప్తిగా చూసి బయటకు నడిచాడు.

గంట క్రితం తన ఇంట్లో అడుగు పెట్టిన పోతీఫెరకు, ఇప్పటి పోతీఫెరకు సంబంధంలేని విధంగా నడుస్తున్నాడు. మధ్యాహ్న భోజన విషయం అసలు గుర్తులేదు. ఇంట్లో కూర్చోలేకపోయాడు. తన హృదయం నిండుగా ఉంది. అది చాలా నిండుగా ఇంకా నింపబడుతుంది. ఇప్పుడు అత్యవ సరంగా ఎవరితోనైనా పంచుకోవాలి. పోతీఫెర గబగబా నడుస్తున్నాడు. సాయంకాలం చాలా పని ఉంది. ఆసెనతు విషయం ఎటూ తోచక ఉంది. ఇప్పుడే కోలుకుంటున్న తన కుమార్తెకు మరలా మానసికమైన దెబ్బ తగిలితే ఇక జీవితంలో కోలుకోలేదు. ఒక గంటలో యోసేపు విషయాలు కనుక్కొని, తర్వాత కార్యక్రమాల విషయాలలో మునిగి పోవాలి. నైలునది దాటితేనేగాని యోసేపు స్నేహితుడు అక్షాపు ఇల్లు చేరుకోలేము. వంతెన మీద నుండి పోతే చాలాదూరం అవుతుంది. బల్లకట్టు మీద నుండి వెళ్ళాలి అనుకుంటూ ఎడమ ప్రక్కకి గట్టువైపు తిరిగాడు. బల్లకట్టు అవతలి ఒడ్డుకు చేరి ఉంది. అది తిరిగి వచ్చేట్టటికి అరగంట పట్టవచ్చును. ఓను యాజకునిగా మారిన తర్వాత జీవితం మారిపోయింది.

ప్రతిరోజు ఫరో దర్శనం చెయ్యాలి. తను ఒంటరిగా విశ్రాంతిగా ఉండటానికి, తిరగటానికి వీలులేదు. ఎటు పోయినా నమస్కారాలే. తలవంచుకొని ఆలోచించటానికి కూడా వీలు లేదు. ఫరో రథం ఒకటి తన కొరకు, తన కుటుంబం కొరకు ఇచ్చాడు. కాని ఆసెనతు త్రిప్పి పంపించి వేసింది. రథంకాని మన కుటుంబం సొంతమైతే మనం సంఘంలో నుండి సంపన్నుల జాబితాలో చేర్చబడుతామని ఆమె విశ్వాసం. మానవుడు సామాన్యునిగా జీవించేటప్పుడు ఉండే నెమ్మది, సంపన్నతలో ఉండదని అంటుంది. ఫరో పంపించిన పదిమంది సేవకులలో ఐదుగురిని వెనక్కు పంపివేసింది. పెద్ద కుమార్తెగా ఆమె మాటకు ఎవరూ

ఎదురు చెప్పలేదు. తను చేస్తున్న పని ఏమిటో తనకి తెలుసు. సరదాకి కూడా ఆమెతో సరసం ఆడి ఎరుగరు. చిన్నతనం నుంచి తనకు తానుగా బ్రతికింది. అది గర్వం అనటానికి వీలులేదు. ఆత్మ విశ్వాసం. ఇతరుల మీద ఆధారపడి బ్రతకటం కాని, తన కష్టాలు ఇతరులకు చెప్పుకోవటం కాని, అప్పులు చెయ్యటం, ఇతరుల వస్తువులను చూసి ఆశించటం ఆమెకు తెలియదు. తన చేతిలో ఉన్నది కూడ తన సొంతం అని అనుకోదు. పోతీఫెర ఆలోచిస్తూ, నది మీద ప్రయాణం చేస్తూ ఈ తట్టుకు వస్తున్న బల్లకట్టులో నిలబడివున్న అక్షాపు కనిపించాడు. అరే... అక్షాపే. ఇటువైపు ఎందుకు వస్తున్నాడు? తన ఇంటికేనా? అలాగే నిలబడి పోయాడు. ఈ అక్షాపు యోసేపుకు ఐగుప్తు భాష, ఇతర భాషలు, రాజ సంరక్షకుల సేనాధిపతి పోతీఫరు ఇంట్లో నేర్పించాడు. యోసేపు స్నేహం చేసిన వారందరూ ఆశీర్వదించబడ్డారు. ఇప్పుడు ఫరో తన తర్వాత తనంతటి వాడైన యోసేపు ఇంటికి గృహనిర్వాకునిగా నియమించ బోతున్నాడు ఈ అక్షాపుని.

సంతోషంతో పోతీఫెర వద్దకు వచ్చాడు అక్షాపు. నమస్కారాలు పూర్తైన తర్వాత అక్షాపు మొదలుపెట్టాడు "మీ యింటికే బయలుదేరి వస్తున్నాను. మీరెదురయ్యారేమిటి? ఈ సమయంలో నైలు ప్రక్కన ఉన్నారు" పోతీఫెర ఏమి మాట్లాడలేదు. నవ్వి ఊరుకున్నాడు. అక్షాపు తన యింటికి రావలసిన సంగతి ముందు తెలియాలి కదా?

"నాలుగు గంటలకి ఓను ఆలయంలో పూజ తర్వాత ఏమి కార్యక్రమాలు ఉన్నాయి?" అని అడిగాడు అక్షాపు.

"పూజ తర్వాత యోసేపును ఫరో యొక్క రెండవ రథం మీద ఆసీనుని చేయటం ద్వారా యోసేపు ఈ దేశం ఏలికగా ప్రకటించబడతాడు" అన్నాడు పోతీఫెర.

అక్షాపు ఆలోచిస్తూ... "అయ్యా, ఐగుప్తు ఏలికగా నాల్గవ రోజున కదా! రెండవ సింహాసనం అధిష్టించేది. మరి బ్రహ్మచారిని సింహాసనాధీశుని చేయటానికి ఐగుప్తు ఒప్పుకుంటుందా?" అని అడిగాడు.

పోతీఫెర ఆలోచనలో పడ్డాడు. నిజానికి ఈ విషయం తను ఆలోచించవలసినది. తనే ఈ విషయం రాజుగారికి తెలియజేయవలసింది. కానీ అక్షాపు యొక్క దయవలన తను గొప్ప చిక్కులో నుండి తప్పించబడ్డాడు. రాజుగారు కాని రెండు రోజుల తర్వాత అవివాహితుని సింహాసనం ఎక్కించి ఉండినట్టయితే, ఈ రాజ్యంలో తనకు వ్యతిరేకు లనేకులు తన మీద వ్యతిరేకంగా ఫరోకి చెప్పటానికి, మొదటిసారిగా వీలు కలుగజేసిన వాడయ్యేవాడు. ఈ విషయం ఆలోచించే కొలది తను గొప్ప అపాయంలో ఉండి, యోసేపును గురించి ఆలోచించటం ద్వారా, అందులో నుండి బయటపడినట్లు తెలిసింది. పోతీఫెర అక్షాపు భుజం మీద చేయి వేసి "ఇంటికి వెళుతూ, మాట్లాడుకుందాం, పద" అంటూ వెనక్కి తిరిగాడు. అక్షాపు "అదేమిటి? మీరేదో పనిమీద వెళ్తున్నారు కదా! ఇటే వెళ్దాము పదండి" అన్నాడు.

**(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**పత్రిక చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్

# నా చిత్తానుసారుడు



(దావీదు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

దావీదు తన ముఖ్య అనుచరులతో కొండమీదకు వచ్చిన తరువాత దారిలో దొరికిన ఐగుప్తీయుడు "ఇదే ఆఖరు కొండ మరలా ఐగుప్తు దిశగా కొండలులేవు. ఎదురు మైదానం పెద్ద పెద్ద ఇసుక దిబ్బలు కొన్ని దిబ్బలు చిన్న కొండ పరిమాణంలో ఉంటాయి. అమాలేకీయులు ఈ ప్రాంత మంతా వ్యాపించి ఉంటారు" అన్నాడు.

"వారెంతమంది?" అన్నాడు దావీదు.

"వెయ్యిమందికి పైగా ఉంటారు. ఎక్కువమంది గాడిదల మీద, ఒంటెల మీద ఉన్నారు" అన్నాడు.

తన వారికి దగ్గరగా జరిగి "జాగ్రత్తగా వినండి. మన ఎదురుగా ఉన్న ప్రదేశము చాలా విశాలమైనది. ఏ మాత్రం అలజడి జరిగినా ఆ చివరిలో ఉన్నవారు మన స్త్రీలతో సహా పారిపోవచ్చు లేదా వారిని చంపి పారిపోవచ్చును.

సంధ్యవేళలో అబీషై, రద్దయి నూటఏభైమంది యోధులతో సముద్రం వైపుగా వెళ్ళి ఐగుప్తు మార్గం నుండి ఇటు తిరిగి నలుగురు నలుగురుగా ఒక్కొక్క దిబ్బను గమనించి ముందు పగవాని స్వరము నొక్కివేయాలి. మన స్త్రీలను పిల్లలను మాట్లాడనీయవద్దు. అదేవిధంగా యాషాబాను, ఓజెము నూటఏభైమందితో ఎడమ ప్రక్కగా ఏదోము మార్గంగా వెళ్ళి ఇటు తిరగండి. అబీనాదాబు, యోవాబు ఏదోము మార్గమునకే వెళ్ళి సీనాయి నుండి బెయేర్షెబా వచ్చేదారిలో రండి. మిగిలిన వారితో నేను ఈ దారినే వస్తాను. తెల్లవారేలోపు ఈ ఎడారి మధ్యలో ఉన్న ఆ పెద్ద ఇసుకదిబ్బని గురిచేసికొని నడుస్తాము. తెల్లవారే వరకు బహిరంగ పోరాటం జరగకుండాలి" అని కొండెక్కిన విధంగానే క్రిందికి వచ్చారు. సైనికులు సర్దుబాటు ముగిసేటప్పటికి సంధ్యవేళ కావస్తుంది. ఎవరికి నిర్దేశించిన మార్గమున వారు బయలుదేరారు. తనతో ఉన్న వారినందరిని నలుగురు నలుగురుగా చేసిన తర్వాత అందరూ నేలమీద పండుకొని కత్తి కుడిచేత పట్టుకొని నేలమీద ప్రాకుతూ నిదానంగా చెదరి పొమ్మన్నాడు. దావీదు ఇంకా ముగ్గురితో కలసి నేరుగా ప్రాకటం మొదలు పెట్టాడు. అలా ఒక గంట ప్రాకిన తర్వాత ఒకగుట్ట ప్రక్కగా కదలిక వినబడింది. కత్తి చేత్తో పట్టుకొని అలానే వెళ్ళి ప్రక్కనున్న అమాలేకీయుని గుండెలోనికి కత్తి దిగేటట్లుగా గుచ్చాడు. అతని ప్రక్కన ఉన్న స్త్రీ భయంతో అరవబోయింది. ఆమెకి సైగచేసి తెల్లవారే వరకు ఆ ప్రక్కగా వెళ్లమన్నాడు. ఆమె ఎడమ ప్రక్కన పదిగజాల దూరంలో ఉన్న ఒక గుట్ట వైపు చూపించింది. అటువైపు ప్రాకటం మొదలు పెట్టాడు. తన అనుచరులు వెనకాల తనలాగానే వస్తున్నారు.

తెల్లవారేటప్పటికి ఎంతమందిని చంపినది లెక్క తెలియ లేదు. సూర్యోదయమైనప్పుడు లేచి నిలుచున్నాడు. ఆ ఎడారంతా గుఱ్ఱాలతోను ఒంటెలతోను నిండివున్నది. మనుష్యులు ఇంకా బయటకు రాలేదు. ఒక గుట్ట దగ్గరికి పోతే అక్కడ నలుగురు అమాలేకీయులు ఎక్కువగా త్రాగి నిద్ర పోతున్నారు. తన వారితో కలసి నలుగురిని ఒక్కసారే పొడిచారు. వేరొక గుంటలో పదిమంది పిల్లలు నలుగురు స్త్రీలు పండుకొని వున్నారు. ఒక స్త్రీ కూర్చోని చిన్నగా రోదిస్తున్నది. పాలు త్రాగే బిడ్డ ఒడిలో ఉన్నాడు. ఆమె దగ్గరగా వచ్చినప్పుడు ఆమె ఉలిక్కిపడి చూసి సంతోషంతో అరవ బోయింది. ఆమెకు సైగ చేసి తాను వచ్చిన కొండవైపు చూపించి వీరందరిని తీసుకొని ఆ కొండ వెనుకకు వెళ్ళ మన్నాడు. దారిలో ఆ దిబ్బల వద్ద వున్న స్త్రీలను తీసుకొని వెళ్ళమన్నాడు.

దావీదు అతని ముగ్గురు అనుచరులు ఆ గుంటలో కూర్చోని చూస్తున్నారు. ఆ స్త్రీలు పిల్లలు బయలుదేరి కొండవైపు వెళ్తుంటే దారిలో కొందరు స్త్రీలు కలిసారు. వారంతా ఉత్తరంవైపు వెళ్తుంటే దావీదు వెనుక వైపు నుండి ఆరుగురు అమాలేకీయులు వెళ్తున్న స్త్రీల వైపు చూస్తూ

అరుస్తూ గుఱ్ఱాల మీద వస్తున్నారు. వారు దావీదును చూడలేదు. పారిపోతున్న స్త్రీలమీదనే వారి దృష్టియున్నందున దావీదునకు దగ్గరగా వచ్చిన తర్వాత ఒక్క ఉదుటున లేచి మొదటి దెబ్బకే నలుగురిని చంపి మిగిలిన ఇద్దరిని గుఱ్ఱాల మీద నుండగానే కత్తులు విసరి చంపాడు.

ఒక్కసారిగా ఆ ఎడారి అరుపులతో కేకలతో నిండి పోయింది. అన్ని ప్రక్కల నుండి తన యోధులు అమాలేకీయుల మీద పడ్డారు. మత్తులో ఉన్న ఎక్కువమంది అమాలేకీయులు సరిగా నిలువలేనందున వారిని మట్టుపెట్టటానికి ఏమి కష్ట పడనవసరం లేకపోయింది.

స్త్రీలు పిల్లలు భయపడి అరుస్తూ కొండవైపుగా పరిగెత్తారు. మధ్యాహ్నం వేళకి చాలాభాగం పూర్తి అయినప్పటికి ఆకలి అలసట దావీదు దండు వారిలో చాలామందిని బలహీనులను చేసింది. అందువల్ల అనుకున్న దానికన్నా ఎక్కువ సమయం పట్టింది. ఇంతలో ఒంటెలు బహువేగంగా దక్షిణం వైపు పరిగెత్తటం చూసారు. అవి ఇసుకలో పరుగెత్తటం అలవాటైనందువల్ల పెద్ద గుంపు వాటివెంట పరుగెత్త లేక పోయారు. సూమారు నాలుగు వందల ఒంటెల మీద యవ్వనులైన అమాలేకీయులు తప్పించుకొని సీనాయి వైపుగా వెళ్లారు. మరలా సాయంకాలం కావస్తుంది. తూర్పు వైపుగా కొంతమంది ఉన్నట్లుగా తెలిసి కొంతమంది అటు వెళ్ళారు. మిగిలినవారు అక్కడ ఉన్న ఆహారం తిని ద్రాక్షారసం త్రాగిన తర్వాత గొఱ్ఱెలను గాడిదలను దుస్తులను పోగుచేసారు. దావీదు ఒక ఎత్తైన గుట్టమీద కూర్చున్నాడు. ఇప్పుడు చనిపోయిన శవాల దగ్గరకి వెళ్ళమన్నాడు. శవాలను ఇసుకలో నెట్టి వారు ధరించిన దండలు, చేతి కంకణాలను, కత్తులను, బళ్ళెములను దావీదు వద్దకు తెచ్చారు. తూర్పు తట్టు వెళ్ళిన వారు కొందరు స్త్రీలను పిల్లలను బంగారు నగలను గుఱ్ఱములను తీసుకొని వచ్చారు.

అందరూ కలసి పశువులను, గొఱ్ఱెలన్నిటిని, ఇవి దావీదునకు దోపుడు సొమ్మని మిగిలిన తమ స్వంత పశువులకు ముందుగా వీటిని తోలిరి. స్త్రీలను పిల్లలను గుఱ్ఱముల మీద కూర్చుండ బెట్టుకొని కొండవైపుగా నడిచారు. కొండకు చేరగానే అందరూ ఎవరి భార్యా పిల్లలను వారు చూచుకొని సంతోషించిరి. ఎవరికి ప్రాణహాని జరగనందుకు మనసులోనే దేవునికి స్తుతులు చెల్లించుకొని భోజనాలు చేసి అక్కడే పండుకొని నిద్రపోయారు. ఉదయాన నిదానంగా నిద్రలేచి బెసోరు వాగు వైపుగా బయలుదేరారు. బెసోరు వాగు వద్ద అలసి ఆగిపోయిన రెండువందల మంది వాగువద్ద ఉండి పిల్లలను స్త్రీలను, పశువులను ఏరు దాటించారు. వాగు వద్ద మిగిలి పోయిన వారు కూడా వారి భార్య బిడ్డలను కలసికొని ఆనందిస్తుంటే గుంపులో ఒక ప్రక్క ఏదో వాదన వినవచ్చింది. దావీదు అటుగా వెళ్లాడు. ఈ గుంపులో మొదటి నుండి దుర్మార్గులు, పనికిమాలిన వారుగా వున్నవారు యాషాబానుతో వాదిస్తున్నారు.

దావీదును చూసి యాషాబాను దగ్గరకి వచ్చాడు. “అలసి వాగుదాట లేకపోయిన రెండువందల మందికి దోపు సొమ్ములో భాగం లేదని, వారి భార్యా పిల్లలను మాత్రం వారు తీసుకొని వెళ్ళవచ్చునని సిక్లగులో నిన్ను రాళ్ళు రువ్వి చంపాలని అనుకున్న వారు అంటున్నారు” అన్నాడు.

దావీదు గబగబా వారి యొద్దకు వెళ్ళి “నా సహోదరులారా! యెహోవా మనలను కాపాడి మన మీదికి వచ్చిన ఈ దండును మనకప్పగించి మనకు దయచేసిన దాని విషయంలో మీరు ఈలాగున చేయకూడదు” అని ప్రక్కగా వచ్చి మరలా వారి వైపు తిరిగి “మీరు చెప్పినది ఎవరు ఒప్పుకొందురు? యుద్ధమునకు పోయిన వాని భాగమెంతో సామానునొద్ద నిలిచిన వాని భాగము అంతే అని వాడుక మాట. అందరూ సమంగానే పాలు పంచు కొనెదరు గదా!” అన్నాడు.

అందరూ దావీదు మాటలను శ్రద్ధగా వింటున్నారు. తిరిగి దావీదు “యెహోవా మనకు అమాలేకీయులపై విజయం దయచేసిన సమయంలో మనలో మనం ఈ విధంగా వాదులాడుకొనుట తగదు. ఈ దండులోని వారందరము సమాధానముగా నుండుట మనకు మేలు” అన్నాడు. అక్కడ ఒక గంట విశ్రాంతి తీసుకొని మధ్యాహ్ననికి సిక్లగు చేరారు. **(సశేషం)**



# ‘అందమైన అబద్ధం’



మనం టీ.వి.లోనో, ధియేటర్లోనో సినిమా చూసేటప్పుడు తన్మయత్వంతో, సినిమాలో లీనమైపోయి చూస్తుంటాం. సినిమా అనేది నటన అని, మనం చూసేదంతా అబద్ధమనే దృష్టితో అస్సలు చూడము కాబట్టి సినిమాలో లీనమైపోయి నవ్వుతూ, ఏడుస్తూ చూస్తాము. ఒక మూడు గంటల అబద్ధం మనల్ని ఎంత ప్రభావితం చేస్తుందో కదా! ఏదెను తోటలో మధ్యలో దేవుడు వేసిన మంచిచెడ్డల తెలివినిచ్చే చెట్టు ఫలమును హవ్వ ఎన్నోసార్లు చూచినప్పటికీ అందంగా కనబడని పండు సాతాను హవ్వతో చెప్పిన ఒక అందమైన అబద్దంతో, చూపునకు రమ్యంగా అందంగా కనబడటంతో పాపంలో పడింది. ఈ లోకమంతా అబద్ధాన్నే నమ్ముతుంది. అబద్ధము, నటన అయిన సినిమాకి మనుష్యులు ఎలా ఆకర్షితులై సినిమాలో లీనమై పోతున్నారో, అలాగే ఈలోక నటనకు కూడా మనుష్యులు ఆకర్షితులై లోకాన్ని నమ్ముతున్నారు. ఈ లోకమనేది నటన అని తెలీక దానిని అనుభవించడానికి మనుష్యులు లోకానికి బానిసలైపోతున్నారు. “ఈ లోకము అనుభవించువారు అమితముగా అనుభవింపనట్టును ఉండవలెను; ఏలయనగా ఈ లోకపు నటన గతించుచున్నది” (1కొరింథీ. 7:31). ఈ లోకమనేది ఎండమావి లాంటిది. ఎండమావిలో నీళ్ళు ఉండటం ఎంత అబద్ధమో, ఈ లోకంలో ఏదో అనుభవిం చాలనుకుంటే, ఏదో సాధించాలనుకుంటే అది అబద్ధమే అవుతుంది. ఈ లోకమహిమ, దానిలోని అందాలన్నీ అబద్ధమే. మనుష్యులను దేవుని నుండి దూరం చేయడానికి సాతాను రంగుల ప్రపంచాన్ని సృష్టించి మనుష్యుల ముందు పెట్టింది. ఇదొక మాయా ప్రపంచం. ఖరీదైన వస్తువులతో అలంకరింప బడిన విలాసవంత మైన పెద్ద పెద్ద బిల్డింగులు, వాటికి రంగురంగుల లైట్లు, వెడల్పైన రోడ్లు, విలాసవంతమైన కార్లు, మెట్రోరైళ్ళు, విమానాలు, రోజుకో కొత్త ఫ్యాషన్తో వేసుకున్నారా లేదా అన్నట్లు ఉండే డ్రస్సులు వేసుకొని తిరిగే మనుష్యులు, క్లబ్బులు, పబ్బులు, మాల్స్, రెస్టారెంట్లు, బిర్యానీలు, పిజ్జాలు ఒక్కటేంటి చెప్పుకుంటూపోతే విసుగొచ్చేటన్ని వింతలు, విశేషాలతో సృష్టించిన ఈ మాయా ప్రపంచలోకి మనిషి ఒక్కసారి అడుగుపెట్టాడంటే ఇంక దేవున్ని మర్చిపోవాల్సిందే. ప్రస్తుతం జరుగుతుంది కూడా అదే. ఈ ప్రపంచాన్ని అనుభవించటానికి ఎంత డబ్బు అయినా సరిపోదు. అందుకే మనిషి ఇరవైనాలుగ్గంటలూ డబ్బు సంపాదించే పనిలోనే ఉన్నాడు. ఇలాంటి మాయా ప్రపంచం మాకొద్దు అనేవాళ్ళు ఒక్కళ్ళనైనా, క్రైస్తవులలో దేవునిబిడ్డలని చెప్పుకొనే వాళ్ళైనా, దేవుని పని చేస్తున్నామని చెప్పుకొనే పాస్టర్లనైనా సరే చూపించ గలరా? అయితే ఇవన్నీ అనుభవించటం తప్పంటారా? అని అనుకోవచ్చు. ఇవన్నీ మనం సాతాను నుండి కాకుండా దేవుని నుండి పొందగలిగితే తప్పు కాదు. ఎందుకంటే, ఈ లోక రాజ్యముల మహిమ సాతానుకు అప్పగింపబడింది (లూకా 4:6). దేవునియందు భయభక్తులు కలిగి, దేవున్ని ప్రేమించే వారు ఇవన్నీ కోరుకోరు. ఈ మాయాలోకపు అందమైన అబద్ధాన్ని, ఈలోక నటనను కోరుకొనే వారు దేవున్ని ప్రేమించలేరు. దేవున్ని బతిమాలి, గోజాడి, ఏడ్చి దేవుని ద్వారా సంపాదించుకున్నా సరే, వాటి అంతం నరకమే. ఈ లోకసుఖాలను తనకిష్టమొచ్చినట్లు అనుభవించిన ధనవంతుడు (లూకా 16:24) నరకంలో ఎలా డాన్స్ చేశాడో మన గతీ అంతే. ఐనా పర్వలేదనుకుంటే మీ ఖర్మ. గో టు హెల్.

ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు
**9 4 4 0 2 1 7 7 2 6**

# మధ్యకాలము

క్రీ.పూ. 105లో అలగ్జాండరు జొన్నానస్ తన రాజ్యమును విస్తరింప చేయాలనుకున్నాడు. అయితే ఈజీప్టు వారైన టొలమిస్, టొలమి లాథిరస్ గాజియన్స్‌కి సహాయం చేసినందు వలన, తన సైన్యంలో సమర్ధులను పోగొట్టుకొని ఐగుప్తును స్వాధీనం చేసికొన్న క్లియోపాత్ర అండ కోరటమైనది. అందుకు గాను క్రేతును ఆమె కుమారుడైన లాథరస్‌కు అప్పగించట మైనది. అలగ్జాండరు దురదృష్టమును ఆసరాగా తీసుకొని అతని రాజ్యమును, అతని వశము చేసికొనవలెనని క్లియోపాత్ర యోచించింది కాని జన్మతః యూదుడైన అననీయ అనబడిన ఒక సేనా నాయకుడు, అలగ్జాండరుకు బంధువైనందున, ఆమె యొక్క అన్యాయపు ఆలోచనకు స్వస్తి చెప్పింది. ఆమె యొక్క కాపుదలను అలగ్జాండరుకు కలిగించాడు.

ఎలాగైతేనేమి అలగ్జాండరు యొక్క యుద్ధకాంక్ష అతనిని క్రొత్తపంథాలో నడిపించింది. అతని దేశము విదేశీ ముట్టడుల నుండి విడుదల పొందినందున అతను సిరియాకు సంబంధించిన గదరా, అమెథస్ పట్టణమును ముట్టడించాడు. అయితే ఫిలదెల్ఫియ రాజైన థియోదోరస్ తన సంపదనంతా అమెథస్‌లో దాచియుంచినందున క్రీ.పూ.101లో అలగ్జాండరు మీదకి లేచి, అతని సైన్యంలో పదివేలమందిని హతముచేసి, దోపుడు సొమ్మును తీసికొని అతనిని వెనక్కి పంపించాడు.

ఈ సంఘటనలు అతనిలో ఏ మార్పు తేనందున గాజాను తగ్గించవలెనన్న ఉద్దేశం ఆదేశ గవర్నరు యొక్క సహోదరుడైన లిసినాస్ యొక్క కుట్ర వలన ఫలవంతమైనది. అలగ్జాండరు ఆ పట్టణమును బహు కౄరంగా నాశనం చేసి అక్కడ వారిని చంపి దోచుకొనవలసినదిగా తన సైనికులకు ఆజ్ఞాపించాడు. మృగత్వముతో కూడిన ఒక విచారకరమైన దృశ్యమునకు ఆ గాజా పట్టణం జన నివాసం లేకుండా నాశనం చేశాడు.

ఈ ప్రజా సంహారం తర్వాత తన దేశమునకు తిరిగి వచ్చి గుడారముల పండుగలలో బలులు అర్పించునప్పుడు అక్కడి ప్రజలు అతనిని బహుగా అవమానించాడు. అందుకు ప్రతిగా తన సైన్యంతో ఆరువేలమందిని పౌరులను సంహరించాడు. అప్పటి నుండి అతను పిసిలియ నుండి ఆరువేల మంది యోధులను కూలికి పెట్టుకొని తన విధి నిర్వహణలో తనకు కాపుదలగా ఉంచుకున్నాడు.

ఇదంతయు చల్లారిన తర్వాత అతను మోయాబీయుల మీదకును అమ్మోనీయుల మీదను దండెత్తి వారిని కప్పము కట్టునట్లు చేశాడు. అమెథాస్ థియోదర్ రాజు విడచినందు వలన, తన తిరుగు ప్రయాణములో దానిని లోబరుచుకున్నాడు. అయినను తన సైన్యంలో చాలా భాగం కోల్పోవుటయే కాక, గదరా పట్టణము వద్ద అరేబియా రాజైన తడస్ ఉంచిన మాటుగాండ్ల వలన తన ప్రాణమునే పొగొట్టుకొన వలసివచ్చేది.

ఇవన్ని తన రాజ్యములో ప్రజలలో అసంతృప్తిని రేకెత్తించి కొత్త కష్టాలు కొనితెచ్చినవి. అయినను వాటన్నిటిని కనివిని ఎరుగని పైశాచిక రీతిలో అణచి వేశాడు. అతనిని ఎవరు ఎదిరించ లేకపోయారు. అతని యొక్క దుర్మార్గత ఎంత పెచ్చరిల్లిందంటే చివరికి అతని రక్తమే అతనిని నాశనం చెయ్యగలదు అనే స్థితికి వచ్చింది. చివరకు దమస్కు రాజైన డమెట్రియస్ యుచారియస్ యొక్క సహాయంతో అతనిని చుట్టుముట్టినందున తన ప్రాణ రక్షణర్థం అతను కొండల లోనికి పారిపోవలసి వచ్చింది.

అతని యొక్క దురదృష్టం వలన తను కూలికి తెచ్చుకొనిన ఆరువేలమందిలో ఎక్కువ మంది అతనిని విడిచిపెట్టారు. ఇది చూసిన డమెట్రియస్ వారిలో వారు కొట్టుకొనేటట్లుగా వారిని విడిచి వెళ్ళడం అలగ్జాండరుకు మేలుకరమైనది. ఈ యుద్ధంలో అలగ్జాండరుకు అనేక మేళ్ళు కలిగినందు వలన ఈ తిరుగు బాటుదారులను జయించి వారిని బెతూన్ పట్టణం నుండి యెరూషలేము తీసుకొని వచ్చాడు. వారి పిల్లలను భార్యలను వారి కళ్ళ ఎదుటే చంపిన తరువాత వారందరిని ఒక్కరోజునే సిలువ వేయించాడు. ఈ సిలువలు వేసే ప్రదేశంలో గొప్ప విందు ఏర్పాటుచేసి ఆ కార్యక్రమమును తిలకించుటకు అతని భార్యలను,ఉంపుడు కత్తెలను పిలిచాడు. తరువాత దమస్కు రాజు మీద ప్రతీకారము తీర్చుకొనుటకై దండెత్తి అనేక పట్టణములను పట్టుకొని తిరిగి వచ్చునప్పుడు అతని ప్రజల నుండి అతనికి గొప్ప గౌరవం లభించింది. **(సశేషం)**

# నీ సృష్టికర్త

మానవ శరీరం కొన్ని వేల లక్షల కణాల సముదాయం. కణకేంద్రకంలోనే మనిషి ఎదుగదలకు అవసరమైన సమాచారాన్ని అంతా దేవుడు భద్రపరిచాడు. దానిని వైజ్ఞానికి భాషలో డి.యన్.ఎ అంటాం.

డి.యన్.ఎ (డిఆక్సీరైబో న్యూక్లిక్ యాసిడ్) అనే ప్రత్యేకమైన పదార్థం కణం మధ్యభాగంలో ఉంటుంది. ఈ కణాలు స్వచ్ఛంధ్ధంగా తమ వంటిమరొక కణాన్ని తయారు చేస్తుంటాయి. అలా తయారు చేయడానికి కావలసిన సమాచారమంతా ఈ డి.యన్.ఎలో పొందుపరచబడి ఉంటుంది.

శరీరంలోని ప్రతి అవయవం, దాని ఎదుగుదల, అందుకు కావలసిన ప్రొటీన్‌ల నిష్పత్తి వంటి సమాచారం అంతా ఈ డి.యన్.ఎలోనే పొందుపరచబడి ఉంటుంది.

డి.యన్.ఎలో 23జతల క్రోమోజోమ్స్ ఉంటాయి ఇవన్ని మెలిత్రిప్పిన నిచ్చెన ఆకారంలో (ట్విస్టెడ్ ల్యాడర్) అమర్చబడి ఉంటాయి. అంతేకాదు శరీర నిర్మాణంలో ఎంతో ప్రధాన పాత్రను పోషించే రకరకాల ప్రోటీన్స్ ఉంటాయి. ఆ ప్రోటీన్స్ అమరికను బట్టి డి.యన్.ఎలో సమాచారం నిక్షిప్తమై ఉంటుంది.

మానవ శరీరంలో దాదాపు 10 ట్రిలియన్ కణాలు ఉంటాయి. అంటే 10,000000000000 కణాలన్నమాట

ఒక్క కణంలోని డి.యన్.ఎను స్ట్రెచ్ చేస్తే అది దాదాపు 6 అడుగులు ఉంటుందట.

మానవ శరీరంలోని మొత్తం కణాల డి.యన్.ఎను ఒక దగ్గర చేరిస్తే అది దాదాపు 10 బిలియన్ మైల్స్ అంత పొడువు ఉంటుందట. అంటే 10,000,000,000 మైల్స్ అన్నమాట. ఈ దూరం భూమికి చంద్రునికి మధ్య ఉన్న దూరానికి దాదాపు 500 రెట్లు.

డి.యన్.ఎలో ఉన్న సమాచారంలో కేవలం 2% మాత్రమే శాస్త్రవేత్తలు డీకోడ్ చేయగలిగారు.

ఒక నిమిషానికి 60 అక్షరాలు వ్రాయగలిగితే డి.యన్.ఎలో సమాచారం మొత్తం వ్రాయడానికి దాదాపు 95 సంవస్సరాల సమయం పడుతుంది.

అత్యంత ఎక్కువ సమాచారాన్ని నిక్షిప్తం చేయగలిగే మెమరీకార్డ్ మానవ డి.యన్. ఎ అనవచ్చు. ఎందుకంటే ఒక గ్రాము డి.యన్.ఎలో 700టెరా బైట్స్ డేటా స్టోర్ అయిఉంటుంది. అంటే 700,000,000,000,000 బైట్స్ డేటా అనమాట.

మనిషి శరీరంలో మొత్తం 50గ్రాముల డి.యన్.ఎ ఉంటుంది. అంటే మానవ శరీరం 215 పెటాబైట్స్ సమాచారాన్ని కలిగి ఉంటుంది.

మానవ శరీరంలోని డి.యన్.ఎలోని మొత్తం సమాచారాన్ని భద్రపరచాలి అంటే 3,58,000 గంటల హెడి విడియోగా రూపొందించాలి. ఈ వీడియోను మొత్తం చూడడానికి 40 సంవత్సరాల సమయం పడుతుంది. అదీ కూడ నిద్రించకుండా వీక్షిస్తే.

భూమి మీద ఉన్న మనుష్యులందరి డి.యన్. ఎ 99.9% ఒకేలా ఉంటుంది. కేవలం 0.1% డిఫరెన్స్ మనలను ఇంత ప్రత్యేకంగా ఉంచుతుంది అంటే ఎంత ఆశ్చర్యమో కదా!

ఒక్క జీవకణం అందులోని సమాచారాన్ని తెలుసు కొనుటకు మానవుడు, అత్యధిక మేధాసంపత్తి గల మానవులు, సైంటిస్ట్‌లుగా పిలువబడేవారు తలమునక లౌతున్నా ఫలితం లేదు. అంటే మానవ శరీర నిర్మాణం ఎంత క్లిష్టమైనదో, దానిని నిర్మించడానికి దేవుడు చూపిన శ్రద్ధ ఎటువంటిది తెలుస్తుంది.

దేవుని ముందు నిలబడుటకు ఏ విధముగా సరిపోని మానవుడు ఎంతో ప్రాధాన్యత ఇచ్చుకునే పనులను ప్రక్కనపెట్టి కాస్తంత సమయం కేటాయించి ఆలోచిస్తే మానవ జీవితం, దాని విలువ సరికొత్త కోణంలో వాస్తవిక రూపంలో సాక్షాత్కరిస్తుంది. అప్పుడే నీ జీవితానికి విలువను ఇచ్చిన దేవుని ఔన్నత్యాన్ని కనుగొంటావు.

సాక్ష్యము

# శ్రీమతి ఎ. రత్నకుమారి

నా పేరు రత్నకుమారి. నేను కరీంనగర్ జిల్లా, ఇబ్రహీం పట్నం జడ్.పి. హైస్కూల్లో రికార్డ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాను. దేవుని కృపనుబట్టి నా తీరిక సమయంలో దేవుని పని చేయుటకు దేవుడిచ్చిన అవకాశాన్నిబట్టి దేవునికి స్తోత్ర ములు. కాని దేవుని పని జరగటం ఇష్టంలేని సాతాను నాకు అనేకమైన చిక్కులు తీసుకొస్తూ దేవుని పనికి ఆటంకం కలిగించ టానికి శతవిధాల ప్రయ త్నాలు చేస్తున్నాడు. అయిన ప్పటికీ దేవునియందలి గొప్ప ధైర్యంతో, దేవుడిచ్చిన స్వస్థతవరంతో ముందుకు సాగి పోతూ యేసుప్రభువు సాక్షిగా జీవిస్తున్నాను.

నాకు 8 సం॥ వయస్సు ఉన్నప్పుడు మా నాన్నమ్మ (హన్నమ్మ)గారు నాతో, నీ అవసరత అందరికంటే ముందు యేసయ్యకు చెప్పు తరువాత నీవు అడుగవలసిన వాళ్ళను అడుగు అప్పుడు నీ అక్కరలు తీరుతాయి అని చెప్పింది. ఈ మాటలు నా జీవితంలో జయంపొందుకుంటు ముందుకు పోవడానికి కారణమయ్యాయి. 8 సం॥ల వయస్సులో నేను మూడు దర్శనాలు చూచాను. (1) యేసయ్య స్వయంగా నాకు ఆహారం వడ్డించారు. (2) నా ప్రార్థనలు ధూపము లాగా పైకి వెళ్ళినట్లు యేసయ్య నాలోకి వచ్చినట్లు (3) ఒక పునాదిరాయిని నా భుజాల మీద పెట్టి ఇల్లు కట్టమన్నాడు. నేను కల్వరి కొండకు యేసయ్యను సిలువ వేసిన దిక్కుకు ఈ రాయి మోసుకుంటూ వెళ్తున్నాను.

ఒంగోలు, క్లౌపేట, 6వలైనులోని మా చర్చి కాంపౌండులో ఉన్నప్పుడు నా హృదయమంతా యేసయ్యే, తరువాత అక్కడ నుండి బయటకు వచ్చాము. యేసు ప్రభువుని పూర్తిగా మర్చిపోయాను. 1990 సం॥లో ఒకరోజు నాకు కలలో మత్తయి 21వ అధ్యాయం దేవదూత చెవిలో చదువుతూ వుంది. 5,6 వచనాలు చదువగానే నాకు మెల కువ వచ్చింది. బైబిలు తీసి చదివితే నా కలలో చదివిన వచనాలే. అప్పుడు సమయం ఉదయం ఐదు గంటలు. నాకు చాలా భయం వేసింది. 1982 జనవరి 22న మా నాన్నమ్మగారు చనిపోయిన 15 రోజులకు నా దగ్గరకు ఒక దేవదూతలా వచ్చి నాతో –అమ్మా! నువ్వు ఎప్పుడు సువార్తలు చదవాలి అని చెప్పింది. అప్పుడు నేను అంతగా పట్టించుకోలేదు. ఎప్పుడైతే కలలో మత్తయి 24వ అధ్యా. చదువబడిందో అప్పటి నుండి సువార్తలను చదవడం ప్రారంభించాను. చదువుతున్నన్ని రోజులు నాలో అగ్ని మండుచున్నట్లు ఉండేది. యేసయ్య కొరకు ఏదో చెయ్యాలి అనే తపన నాలో కలుగసాగింది. అప్పటికే నేను శ్రమల సుడిగుండంలో, పాపపు ఉచ్చులో ఉన్నాను. నువ్వు ఈ ఉచ్చు నుండి తప్పించుకోలేవు అని సాతాను భయపెట్టడం, నాకు కలిగిన దర్శనాలు నన్ను బలపరచడం "నువ్వు నా సేవకు రాలివి భయపడకు" అని ప్రభువు ఓదార్పు నన్ను ఆత్మ హత్య చేసుకోనివ్వలేదు. లేకుంటే నేను ఎప్పుడో చనిపోయి ఉండేదాన్ని. నిజంగా నా కొరకు ఆయన ఎంతో ఎదురు చూశాడు. హృదయం పూర్తిగా మారి ఆయన దారిలోకి వచ్చే దాక ఆయన నన్ను విశ్రమింపనియ్యలేదు కావచ్చు. కుమ్మరి పాత్ర చేయుచుండగా అది విడిపోయినా, ఎంతో ఓర్పుతో కనిపెట్టి మంచి పాత్రను చేయుట కొరకు కనిపెట్టినట్లుగా నాకు అనిపించేది.

నాకు కరీంనగర్‌లో ఉద్యోగం వచ్చిందున 29 సం॥ల వయస్సులో 11సం॥ల కొడుకుతో ఒంటరిగా నేను కరీంనగర్‌లో జీవించవలసి వచ్చింది. లోకజ్ఞానం లేదు. శూన్యంలో ఒక్క వ్యక్తి ఉంటే ఎలా ఉంటుందో నాకు అర్థం అయ్యింది. ఎవవరెవరో వచ్చి మాకు తెలిసిన పెద్దఆఫీసర్లు ఉన్నారు, మీరు వస్తే పరిచయం చేసి మీకు త్వరగా ఉద్యోగం వచ్చే ఏర్పాటు చేస్తామని అనేవాళ్ళు. చిన్ననాటి నుండి ఎవర్నన్నా ఏదైనా అడగటానికి ముందు యేసయ్యను అడగాలి అని నేర్చుకున్నా. ఎంత పెద్ద ఆఫీసర్లు అయినా "నా ప్రభువు ముందు వట్టివారే". నేను ఎవరి సహాయాన్ని అర్థించలేదు. విధవరాలు పక్షముగా వ్యాజ్యమాడతాను, తండ్రిలేని వారికి తండ్రిని అన్నాడు యేసయ్య. రోజు వేకువనే 5గంటలకు లేచి నా కొడుకుని కుర్చోబెట్టుకొని కన్నీటితో ప్రార్థించే దాన్ని. జూన్ 1994న నాకు ఉద్యోగం ఇచ్చారు. అది కూడ కరీంనగర్‌కు 105 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నంలో. అది పల్లెటూరు. అందరు నన్ను భయ పెట్టారు. ఆ ఊరు మంచిది కాదు అక్కడ అంతా

నక్సలైట్లు నువ్వు వెళ్ళకు, కలెక్టరు దగ్గరకు వెళ్ళి నీ సమస్య చెబితే నిన్ను ఇంక ఎక్కడికైనా మారుస్తారు అన్నారు. కాని నేను అనుకున్నాను నా యేసుకు తెలియదా! నన్ను ఎక్కడికి పంపాలో. నేను ఎక్కడ ఉండాలో ఆయనకు తెలుసు కాబట్టి నన్ను ఎక్కడ అపాయింట్ చేస్తారో అక్కడికే వెళ్ళాలని నిశ్చయించుకున్నాను. ఎక్కడ ఉన్నా కాపాడేవాడు ఆయనే! అనుకున్నా. 1994 జూన్ 5వతేది. అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకోవడానికి జిల్లా పరిషత్ ఆఫీస్‌కి వెళ్ళాను. నాకు ఆర్డర్ కాపీ ఇచ్చిన ఆఫీసరు నువ్వు చాలా అదృష్టవంతు రాలవు అన్నాడు. ఎందుకు సార్! అన్నాను. ఒక్కరోజు నీ ఫైల్ రావడం ఆలస్యం అయితే నీకు హెల్పర్ జాబు వచ్చేది. నీకు రికార్డు అసిస్టెంట్‌గా రాసి, టైప్ చేసిన తరువాత బి.ఎ. చదివిన వ్యక్తి ఫైల్ వచ్చింది. బి.ఎ. చదివిన వ్యక్తికి హెల్పర్ జాబు నువ్వు పదవ తరగతి నీకు అసిస్టెంట్ జాబు అన్నారు. నేను ఆశ్చర్యపోయాను, అధికారులను నియమిం చుట యెహోవా వశం. నా ఆర్డర్ తీసుకొని ఇబ్రహీం పట్నం బయలుదేరాను. నిజామాబాద్ బస్సు ఎక్కి కూర్చు న్నాను. ఒక స్త్రీ నా ప్రక్కన కూర్చున్నది. ఆమెకు నా సంగతి చెప్పాను. నాకు ఏమి తెలియదు ఎక్కడిదాక టిక్కెట్టు తీసుకోవాలి అన్నాను. మెట్‌పల్లికి తీసుకో అక్కడ నుండి ఇబ్రహీంపట్నం జీపు వస్తది అన్నది. అలానే వెళ్ళి ఇబ్రహీం పట్నంలో దిగగానే నాతో ప్రభువు మాట్లాడాడు. నువ్వు ఇక్కడ నా సేవ చేస్తావు అన్నాడు. నాకు అలా అనిపిస్తుం దేమో అనుకున్నాను. కాని అది ఈ రోజున సగం నెర వేరింది. దేవునికి స్తోత్రం!

కరీంనగర్‌లో సి.యస్.ఐ. చర్చికి వెళ్ళేదాన్ని. ఒక సువార్తికుడు వాక్యమునందించిన పిదప, మీ దగ్గర డబ్బు వుంటే ఆయనకు సహాయం చేయండి అని ప్రకటన చేశారు. నా వద్ద కానుక వేయగా ముప్పై రూపాయలు మాత్రమే ఉన్నాయి. అవి కూడా కిరోసిన్ తెచ్చుకోవాలి. నెలకు ఐదులీటర్ల కిరోసిన్ నాకు అవసరం ఐదు లీటర్లు ముప్పై రూపాయలు. నెలకు ఒక్కసారి మాత్రమే కిరోసిన్ దొరుకు తుంది. ఆ రోజు పోకపోతే దొరకదు - అంతకు మించి ఒక్కరూపాయి కూడా నావద్ద లేవు, కాని దైవజనునికి సహాయం చేయాలి. నా దేవుడు గొప్పవాడు నాకు సహాయం చేస్తాడు అనుకొని ముప్పై రూపాయలు ఆయనకు ఇచ్చాను. ఇంటికి వచ్చాక కిరోసిన్ తెచ్చుకోకపోతే నెలంతా దొరకదు ఎలా అని ప్రభువుని అడుగుతున్నాను. అంతలో మా ఎదురింటి ముసలమ్మ నన్ను పిలిచి నాతో కిరోసిన్ షాపుకి వస్తావా! నడిచి కాదులే ఆటోలో పోదాం! అన్నది. అమ్మా! మరి నా వద్ద డబ్బులేదు-కిరోసిన్ తెచ్చుకోవడానికి అన్నాను, అది నీకెందుకు? నీకు ఎన్ని లీటర్లు కావాలో అంత డబ్బా తెచ్చుకో, నేను పోయిస్తా అన్నది. డబ్బు తరువాత ఇవ్వొచ్చు. నువ్వైతే నాతోరా. నేను ఒక్కదాన్నే పోలేను అంది. దేవునికి స్తోత్రం! నేను ఐదు లీటర్ల కొరకు అడిగితే నాకు పదిలీటర్లు కిరోసిన్, ఆటోలో వెళ్ళి, వచ్చే ఏర్పాటు నా ప్రభువు చేశాడు. కిలోమీటరు నడిచిపోయి తిరిగి నడచి రావాల్సి వచ్చేది. కాని దేవుని దాసునికి నా వద్ద డబ్బు అంతా వేశాను. నా అక్కర ప్రభువు తీర్చాడు. దేవుడు మన జీవితంలో చేసిన ఉపకారములను మనం మర్చిపోవడం దేవునికిష్టం ఉండదు. నేను ప్రభువుతో నడుస్తున్నందున నా జీవితంలో అనేక సాక్ష్యాలు కలిగి మౌనంగాలేను. అనేకులతో పంచుకున్నాను.

1992వ సం॥లో ఒక రోజు నేను ఇల్లు కడుగు తున్నాను. ఉదయం 10గ॥ల సమయంలో ఇంట్లో ఒక్కదాన్నే ఉన్నాను. టేప్‌రికార్డులో “రక్షకుడైన నా యేసు రేయి పగలు నన్ను కాపాడు” అనే పాట వింటూ కరెంటు స్టవ్ మీద వంటచేస్తూ పని చేసుకుంటున్నాను. కరెంటు స్టవ్‌లో కాయిల్స్ ఐదు నిమిషాల కొకసారి తెగిపోతున్నాయి. నేను ఓపిగ్గా స్టవ్ ఆపి కాయిల్స్ రిపేర్ చేసి ఆన్ చేయగా, మళ్ళీ తెగిపోయింది. ఈసారి మర్చిపోయి అలాగే డైరెక్టుగా వెళ్ళి కాయిల్స్ పట్టుకున్నాను. క్రిందన్నీ నీళ్ళు, నా ఒళ్ళంతా వణుకుతుంది. ఏమైందో అర్థం కాలేదు. ఏంటా అని చూస్తే ఒక వైరు నా వ్రేలికి అతుక్కుపోయి వుంది. అప్పుడు పెద్దగా అరుస్తూ యేసయ్యా అని కేకవేశాను, నా కేకలు ఎవరికి వినపడలేదు. ఆ సమయంలో “రక్షకుడైన నా యేసు రేయిపగలు నను కాపాడు” అని చెవికి విన బడింది. నా వెనుక ఒక వ్యక్తి ఉండి- ఆ వైరుని లాగెయ్యి అన్నట్లు వినబడింది. బోర్డులో నుండి కనెక్షన్ వైరు ఊడి పడింది. హల్లెలూయా! నా ప్రభువు నన్ను కాపాడినాడు.

ఒకరోజు సువార్తలో-నా తండ్రి చిత్త ప్రకారం నేను చేస్తున్నాను. నాఅంతట నేనేమి చేయడం లేదు అనే వాక్య భాగం చదువుచుండగా నాకు ఒక అనుమానం వచ్చింది.

అసలు దేవుడు ఎవరు? యెహోవానా? యేసా? పరిశుద్ధా త్ముడా? అని. ఆ రాత్రే నాకు ఒక కల వచ్చింది. "నేను రోడ్డు మీద వెళ్తున్నాను యేసుప్రభువు ఫోటో రోడ్డు మీద పడి ఉంది. నేను ఆ ఫోటో దాటి వెళ్ళి ఒక విగ్రహాల గుడిలోకి వెళ్ళాను, అంతా చీకటి మళ్ళీ బయటకు రావా లంటే దారి లేదు, అంతా తిరుగుతున్నాను చాలా భయమే సింది. ఒక వెలుగు కనిపించింది ఆ వెలుగు వెంట నడవగా మళ్ళీ రోడ్డు మీదకి వచ్చాను" మరుసటి రోజు అంతా నీరసం, బైబిల్ చదవబుద్ధి కావడంలేదు. దుఃఖం ఆగడంలేదు. తనివితీర ఏడ్చాను. ప్రభువా! యేసయ్య నా కోసం సిలువలో మరణించింది నువ్వు. నాకోసం ఈ భూమి మీదకు వచ్చింది నీవు, నువ్వే కావాలి. నిన్ను నమ్ముకున్నం దుకు ఒకవేళ నరకం ఉంటే కూడా నువ్వే కావాలి నీ తోడు నీ సహవాసమే నాకు ఆదరణనిచ్చింది ప్రభువా అని కన్నీరు కారుస్తూ ప్రార్థించాను. ప్రభువు ఒక్క నిమిషంలోనే నాకు తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడిని గూర్చి తెలియజేశాడు. ఆ గదిలో వెలుగుతున్న బల్బు ద్వారా నాతో మాట్లాడినాడు. అమ్మా, ఈ బల్బు తండ్రి, వెలుగు కుమారుడు ఆ వెలుగును నువ్వు అనుభవిస్తున్నావు చూడు ఆ అనుభవమే పరిశు ద్ధాత్ముడు అని నాతో అన్నాడు. అంతే నా అనుమానపు తెరలు తొలగిపోయాయి. నేను ఎంతో హాయిగా ఊపిరి పీల్చుకున్నాను. నాకు నా ప్రభువుకు అడ్డుగా వచ్చిన దాన్ని ఎదిరించే శక్తిని దేవుడు నాకు అనుగ్రహించాడు.

నా ఆర్థికపరమైన పరిస్థితి సర్కస్‌లో తీగ మీద బొంగు పట్టుకొని నడిచే అమ్మాయి పరిస్థితిలా అనిపించేది. అంత కష్టంగా ఉండేది. నాకు సేవకు ప్రభువు పిలుపు వచ్చింది. సంఘంలో సండేస్కూల్ నడిపిస్తున్నాను. ఏ జీతం ఆశించ లేదు. ప్రతి నెల కంఠత వాక్యం చెప్పే పిల్లలకు, పాటలు పాడే పిల్లలకు నా డబ్బుతో బహుమతులు కొనిస్తూ పిల్లల్ని ప్రోత్సహిస్తు ఉండేదాన్ని. స్త్రీల కూడికలకు పిలిచిన వారి దగ్గర కానుకలు కూడ అడిగేదాన్ని కాదు. ఏ కానుక ఆశించలేదు.

1991 జూన్ మాసంలో నాకు మెడపై చెవి నుండి మెడ దాక అటు ఇటు కోడిగుడ్డు అంత గడ్డలు వచ్చినాయి. నాకు స్వరం రావట్లేదు. ముక్కులో నుండి దుర్వాసన, హాస్పి టల్లో చూపించుకోవాలి అనుకున్నాను. మా ఎదురింట్లో ఉండే అన్యులు నాతో -మీరు యేసు మతపోళ్ళు కదా! హాస్పిటల్‌కు ఎందుకు వెళ్ళుతున్నావు. మీరు ప్రార్థన చేసు కుంటే ఏ రోగమైన తగ్గుతుందంట కదా! అని ఎగతాళిగా అన్నది. ఆ మాట ఎగతాళిగా అన్నా నా చెంప మీద కొట్టినట్లు అనిపించింది. నేను మోకరించి ప్రార్థన చేశాను. ప్రభువా నన్ను స్వస్థపరచు అని ప్రార్థించి రోజు ఆ గడ్డల మీద జెండుబామ్ రాసుకుంటూ ప్రార్థించాను. అవి తగ్గిపోయాయి. ఒకరోజు నా కుమారుడి ఆరోగ్యం బాగా లేకపోతే హాస్పిటల్‌కి తీసుకువెళ్ళాను. ఆ డాక్టర్‌తో నా సంగతి చెప్పాను. ఆయన నా మెడ మీద చేతితో నొక్కి ఏమి లేవు కనీసం బిళ్ళలాగ అన్నా గడ్డలు ఉండాలిగా అన్నారు. నేను ప్రార్థన చేసుకున్నాను అన్నాను. ఎవరు ఏమనుకుంటారో అని నేను ఎప్పుడు ఆలోచించలేదు.

1992 సం॥లో నాకు ముక్కులో గ్లాన్స్ పెరిగి ఊపి రాడేది కాదు. ఒక ఎండాకాలంలోనే ఆరోగ్యం. చలి, వర్షా కాలంలో నాకు తుమ్ములు, జలుబు జ్వరం. ఎప్పుడు అలానే ఉండేది. ఉదయాన్నే బయటకు వెళ్ళాలంటే నావల్లయ్యేది కాదు. అందుకే సూర్యుడు వచ్చేదాకా బయటకు వెళ్ళేదాన్ని కాదు. రాత్రులు ఊపిరాడక ముక్కు పొడిలో జిందాతిలి స్మాత్ కలిపి పీల్చుకొని పడుకుంటే కొంత ఉపశమనం కలిగేది. అది ఐదు నిమిషాలే మళ్ళీ మాములే అలా 1996 దాక బాధ అనుభవించాను. నేను విశ్వాసపదంలోనే నడుస్తున్నా ప్రభువుని ఈ విషయంలో ఎందుకో నేను స్వస్థ పరచమని అడగలేదు. నాకు ఒక దుఃఖముండేది. వేకువనే ఐదు గంటలకు అన్యుల గుళ్ళల్లో పాటలు వినబడతాయి, దర్గాల్లో అల్లా అని వినబడుతుంది కాని, చర్చి వాళ్ళు అలా చేయడంలేదు. నేను రోషంతో 1996లో అరగంట సమయం స్తుతికే కేటాయించాలి అని వేకువనే 5గం॥లకు లేచి 5-30 దాక స్తుతి ప్రార్థన అలవాటు చేసుకున్నా. మరి వేకువనే లేస్తే తుమ్ములు? ఒక్క పాట పాడాలి అంటే పది నిమిషాలు పడుతుంది. ప్రభువా! ఏంటి ఈ పరిస్థితి? నేను నిన్ను మహిమపరచాలి నా స్వరమెత్తి కీర్తించాలి అని కన్నీటితో అడిగేదాన్ని. అలా చాలా రోజులు గడిచిన తరు వాత ఒకరోజు నాకు జ్ఞాపకం వచ్చింది. నాకు తుమ్ముల రోగం ఉండేది కదా! ఏమైంది? అని. ఇప్పుడు నేను చల్లనీళ్ళతో స్నానం చేస్తున్నాను, వేకువనే లేచి బయటకు

వెళతాను. ఏవి నన్ను ఏమి చేయ లేదు. దేవునికి స్తోత్రం. "అతడు నన్ను ప్రేమించుచున్నాడు కనుక అతన్ని తప్పించెదను". నా రోగం కోసం బాధ కంటే వేకువనే నా ప్రభువుకి నా జిహ్వా ఫలాలు అర్పించాలి? నా వలన చుట్టు ప్రక్కల వాళ్ళకు నిద్రభంగం కలిగినా, లేక నా స్వరం బాగులేదని వెక్కిరిస్తారని అనిపించినా స్తుతించాను.

1997లో నాకు విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. ఎలా అంటే నా ఆఫీసులో ఎక్కువ వర్క్, సీటులోనే కుర్చోనే దాన్ని. ఉన్నట్లుండి సాయంత్రం నాలుగు గం॥లకు నేను సీట్లోనుంచి లేవలేకపోయాను. నా కడుపులో నరాలన్ని రాయిలా అయిపోయాయి. లేవలేకున్నా బలం కూడకట్టుకొని మెల్లగా లేచి బాత్‌రూమ్‌కి వెళ్ళి వచ్చి కూర్చున్న. ఇంక కూర్చోనే ఓపిక లేక ఆటో పిలిపించుకొని ఆటోలో పండుకోని ఇంటికి వెళ్ళాను. కడుపు పగిలి పోతుందేమో అనేలా గ్యాస్ ఫామ్ అయింది. ఒక చేప కొట్టుకున్నట్లు కొట్టుకొని ఏడుస్తున్నా. వారం రోజులు హాస్పిటల్‌లో ఉన్నాను. కడుపు నొప్పి తగ్గింది. ఇంటికి వచ్చాను, మరలా మరుసటి రోజు నుండి అదే కడుపు నొప్పి మొదలైంది. నేను మరలా అదే హాస్పిటల్‌కి వెళ్ళాను. డాక్టర్ టెస్ట్ చేసి మీ కడుపులో పుండు ఉంది అని చెప్పి నాకు ఆపరేషన్‌కి అవసరమైన టెస్ట్‌లు రాసి ఇచ్చింది. ఈ టెస్ట్‌లు చేయించుకొని వస్తే ఆపరేషన్ ఎప్పుడు చెయ్యాలో చెబుతా అన్నది. నాకు ఒక్క నిమిషం కళ్ళు తిరిగినట్లు అయింది. ఇప్పటికే 3000 అయినాయి. ఆపరేషన్ అంటే 10,000 అయినా కావాలి! ఎలా? యేసయ్యా నువ్వే దిక్కు అనుకొని రోడ్డు మీదకు వచ్చి ఆటో కోసం చూస్తున్నా ఆ చీటీలన్నీ చించేశాను. ఏదో మొండితనం వచ్చింది. ప్రభువా! ఈ నొప్పి తగ్గించి నాకు ఆరోగ్యం ఇస్తే నీ సేవ చేస్తాను, నీ సాక్షిగా ఉంటాను, ఈ మందులు వాడను అనుకొని ఇంటికి వచ్చి మందులన్నీ దిబ్బలో పోసి మంచం మీద పడుకున్నా ఎంత ఆశ్చర్యం. ఒక స్విచ్ ఆపినట్లు నా కడుపులో బాధ మటుమాయం అయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు నాకు నొప్పి తెలియదు, రాలేదు. దేవునికి స్తోత్రం! ఆయనకు ఇచ్చిన మాట చొప్పున ఆయన చూపిన ప్రదేశములలోనే ఉండి సేవచేస్తున్నాను.

నేను జిల్లా పరిషత్ కరీంనగర్‌నందు డెప్యుటేషన్‌లో డ్యూటీ చేయుచుండగా మా పై అధికారి నేను ఆయనకు లంచం ఇవ్వనందున, నా మీద విషపు దృష్టి కలిగి నాకు ఎలా నష్టము కలిగించాలా అని ఉండేవాడు! నాకు డెప్యుటేషన్ క్యాన్సిల్ అయినందున నేను ఇబ్రహీంపట్నంలో వెళ్ళి స్కూల్‌లో చేరి మళ్ళీ సెలవుపెట్టి కరీంనగర్ వచ్చి చుట్టు ప్రక్కల స్కూల్స్‌లో డెప్యుటేషన్ కొరకు జిల్లాపరిషత్‌నందు అర్జిపెట్టుకున్నాను. నాకు డెప్యుటేషన్ రాకుండా ఆపాలని చూశాడు. కానీ అద్భుత రీతిగా మా ఆఫీసర్ దగ్గర ఉన్న ఒక క్రైస్తవ జె.పి.టి.సి. నా అర్జి చూసి, నా సమస్యను అర్థం చేసుకొని కరీంనగర్ దగ్గరలో ఎక్కడ ఖాళీ ఉంటుందో అక్కడ ఈమెకు డెప్యుటేషన్ ఇవ్వండి అని సంతకం చేశాడు.

డెప్యుటేషన్ అంటే ఎప్పుడు క్యాన్సిల్ అయ్యేది తెలియదు. అందుకని అసలు ఇబ్రహీంపట్నం నుండి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి అని నేను కొంతమందిని సలహా అడిగాను. మంచిదే ట్రాన్స్‌ఫర్ చేయించుకోండి అన్నారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్ కాని, కరీంనగర్ చుట్టు ప్రక్కల మండలాలలోని స్కూల్స్‌లో కాని ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి అని అర్జీ పెట్టుకున్నాను. మా సెక్షన్ క్లర్క్ –మీరు అర్జీ పెట్టుకొని మూడు నెలలు సెలవు పెట్టండి అప్పుడు ఖచ్చితంగా మిమ్ములను బదిలి చేస్తారు అన్నారు. కొందరిని అడిగితే ఈ విషయం నిజమే అని చెప్పినారు. అందుకని నేను 3 నెలలు లాంగ్‌లీవ్‌లో ఉన్నాను. 3 నెలలు తరువాత వెళ్ళి జిల్లా పరిషత్‌లో రిపోర్టు చేయగా మీరు తిరిగి ఇబ్రహీంపట్నం స్కూల్‌లోనే చేరాలని ఉత్తర్వులు ఇచ్చాడు. ఆ లెటర్ చూచి ఎంతో ఏడ్చుకున్నాను. 3 నెలల జీతం దండగ అయింది. నా ఇంక్రిమెంట్ మూడు నెలలు వెనక్కి వెళ్ళింది. మా స్కూల్ హెడ్‌మాస్టర్–నీకు టి.బి.కాని, క్యాన్సర్‌కాని, గుండెపోటుకాని ఉన్నట్టు డాక్టర్ సర్టిఫికెట్ తెచ్చుకో 3 నెలల జీతం ఇచ్చేట్టు చూస్తాను అన్నారు. నా దేవుడు నాకు మంచి ఆరోగ్యమిచ్చాడు. నేను అలా అబద్ధం చెప్పి తెచ్చుకోనన్నాను ఇబ్రహీంపట్నం కరీంనగర్ తిరగడం తప్పలేదు.

నన్ను ఎన్నో రీతులుగా హింసించడమే మా సెక్షన్ క్లర్క్ డ్యూటీగా పెట్టుకున్నాడు. ఒకసారి ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్‌లు పెట్టుకోండి అని మాకు లెటరు వచ్చింది. కావున నేను మా ఒంగోలుకి అప్లై చేశాను. కరీంనగర్ జిల్లా పరిషత్ వాళ్ళు హైదరాబాదుకు నా అప్లికేషన్ పంప

వలసినది. మా సెక్షన్ క్లర్క్ పంపలేదు–మళ్ళీ ట్రాన్స్‌ఫర్లల మీద బ్యాన్ వచ్చిందాక నన్ను తిప్పాడు. ఎన్నిసార్లు అడిగినా ఏదో చెప్పి తప్పించుకోనేవాడు. రోజు బస్సు చార్జీలు, ప్రయాణ బడలిక, ఇంట్లో పని, స్కూల్‌లో పని ఈ ఒత్తిళ్ళతో ప్రభువు సన్నిధిలో ఎంతో ఏడ్చి నన్ను తీసుకో, ఎందుకు నన్ను పుట్టించావు, ఈ కష్టాలు పడలేను అని ఎంతో ఏడ్చాను. ఒకరోజు పేపర్లో మా సెక్షన్‌క్లర్క్‌ను యాంటి కరప్షన్ వాళ్ళు అరెస్ట్ చేసి, ఆయన ఆస్తిని సీల్ చేసి ఆయన్ని సస్పెండు చేశారు అనే వార్త చదివాను. దేవుని చేతిలో పడము అను కుంటారు దేవుని భయం లేనివారు కొందరు. 'ఏలయనగా న్యాయము చేయుట యెహోవానగు నాకు ఇష్టము' (యెషయా 61:8) నేనున్నాను అంటున్నాడు ప్రభువు.

నా జీవన యాత్రలో యేసుప్రభువు సహాయం లేకుండా అడుగు ముందుకు వేయాలంటే నాకు చాలా భయం. మా హెడ్ ఆఫీసు కరీంనగర్ జిల్లాపరిషత్. కాబట్టి మా స్కూల్‌లో స్టాఫ్‌కి ఎప్పుడూ ఎవరికో ఒకరికి జిల్లా పరిషత్‌లో ఏదో ఒక పని ఉండేది. కాబట్టి నాకు రెండు రోజులు ఆన్‌డ్యూటీ ఇచ్చేవాళ్ళు. ఒకరోజు ఇన్‌చార్జీ హెచ్.యమ్‌గారు నాకు ఒక ఫైల్ ఇచ్చి కరీంనగర్‌లోని ఒక స్కూల్‌లో ఇవ్వమన్నారు. నేను ఫైల్ తీసుకుని ఇబ్రహీంపట్నంలో బస్సు ఎక్కి మెట్ పల్లిలో దిగి, మరలా కరీంనగర్ బస్సు ఎక్కాలి. ఆ రోజు ఇబ్రహీంపట్నంలో నేను ఎక్కిన బస్సు చాలా రద్దీగా ఉంది. ఫైల్ హ్యాండ్‌బ్యాగ్ చేతిలో చాలా బరువుగా ఉన్నాయి. నేను ఫైల్‌ని నా ఎదురుగా లగేజి పెట్టుకునే స్థలంలో పెట్టాను. మధ్యలో సీటు ఒకటి ఖాళీ అయితే నేను ఆ సీట్లో కూర్చు న్నాను. మెట్‌పల్లి రాగానే కరీంనగర్ బస్సు రెడీగా ఉంది. త్వరగా వెళ్ళి బస్సులో కూర్చున్నాను. దాదాపు ఒక గంట ప్రయాణం తరువాత నాకు ఆ ఫైల్ గుర్తుకు వచ్చింది.ఆ ఫైల్ నేను మెట్‌పల్లి బస్సులో మర్చిపోయాను. అంతే నా గుండె ఆగినంత పనైంది. చెప్పరాని భయం, ఆందోళన ఏమి చెయ్యాలి నేను తిరిగి మెట్‌పల్లికి వెళ్ళినా, ఆ బస్సు మరలా ఇబ్రహీంపట్నం మీద నుండి గుమ్మిర్యాల గ్రామా నికి పోతుంది. తిరిగి రావాలంటే రెండు గంటల టైం పడుతుంది. అప్పటికి సాయంత్రం ఆరుగంటల ముప్పై అయిదు నిమిషాలు అయింది. నేను ఇప్పుడు కరీంనగర్‌కు బయలుదేరితే ఎనిమిదిన్నర అవుతుంది. ఆ బస్సుకోసం ఎదురుచూస్తే చాలా టైం అవుతుంది. నేను ఈ సమస్య నుండి ఎలా గట్టెక్కగలను? వెనక్కి వెళ్ళాలంటే టైమ్ లేదు. ఇంటి దగ్గర నా కొడుకు ఏడుస్తాడు. ఎలా? నేను ప్రార్థన చేసుకున్నాను. ప్రభువా! ఈ పిచ్చి, పిచ్చి ఆలోచనలు ఆపెయ్యి అని ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాను. నాకు ఒక వాక్యం గుర్తుకు వచ్చింది. యెషయా 9:6లో ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త. ఆ మాట పదే, పదే నా చెవులలో మారు మ్రోగింది. వెంటనే 'ఆలోచన కర్త, నాకు మంచి ఆలోచన ఇచ్చి నన్ను ఆదుకో' అని ప్రార్థించాను.

నా ఫ్రెండ్ పద్మ కోవర్కర్ అప్పట్లో జనాభా లెక్కల డ్యూటీలో ఉంది కాబట్టి ఆమె ప్రొద్దునే మొదటి బస్సుకి మెట్‌పల్లిలో బస్సు ఎక్కి ఇబ్రహీంపట్నంలో స్కూల్‌కి వెళ్ళాలి. ప్రభువు "నువ్వు పద్మకి ఫోన్ చేసి బస్‌స్టాండ్‌లో మైకు దగ్గర కుర్చోనే వ్యక్తిని కలిసి నిన్న బస్సులో ఒక ఫైల్ మర్చి పోయాం మీ దగ్గర ఉన్నదా! అని అడగమను. ఆయన ఫైల్ ఇస్తాడు!" అనే ఆలోచన ఇచ్చాడు. నేను కరీంనగర్‌లో దిగి పద్మకి ఫోన్ చేసి నాకు ప్రభువు ఇచ్చిన ఆలోచనే చెప్పాను. సరే, అలాగే చేస్తా అంది. ఆమె స్కూల్‌కి వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చేటప్పటికి రాత్రి ఏడు గంట లౌతుంది. ఇప్పటిలా, అప్పుడు సెల్ ఫోన్లు లేవు, ఆమె ఇంటికి వచ్చేంత వరకు ఉపవాస ప్రార్థనలో ఉన్నా. ఎప్పుడు సాయంత్రం అవుతుందా! అని ఆదుర్దగా ఎదురు చూశాను. ఏడుగంటలకు ఫోన్ చేశాను. పద్మ – రత్నకుమారి నువ్వు చెప్పినట్లే జరిగింది. నేను ఎనౌన్సర్ దగ్గరకు వెళ్ళగానే ఆ ఫైల్‌ను నాకు ఇచ్చి ఇది సాయంత్రం లాస్ట్‌బస్‌లో మేము అంతా చెక్ చేసినప్పుడు మాకు దొరికింది. ఎవరో ఉ ద్యోగస్తులు పోగొట్టుకున్నారని మేము దాచాము అని నాకు ఇచ్చారు. నేను మన స్కూల్‌లో ఎవరు చూడకుండా భద్రంగా తెచ్చాను అన్నది. దేవుని నామానికి స్తోత్రములు!

సాతానుడు విజృంభించాడు. 4, 5 గ్రామాల సాయి భక్తులు ఆర్.యస్.యస్., బి.జె.పి. పెద్దలు, సర్పంచి దగ్గరకు నన్ను పిలిపించారు. నువ్వు గవర్నమెంటు ఉద్యో గివైయుండి మతప్రచారం చేసి మా పిల్లలను మతంలోకి లాగుతున్నావని నన్ను నిలదీశారు. నేను నోరు విప్పలేదు. ఈసారి నీ పేరు వినబడితే నీ ఉద్యోగ విషయంలో చాలా నష్టపోతావు జాగ్రత్త అని వెళ్ళిపోయారు. **(సశేషం)**

# మదర్ తెరీసా

జీవముగల దేవుడైన యేసుప్రభువు నామమున మీకు శుభములు. బైబిలు గ్రంథములో ఎందరో జీవిత చరిత్రలను చూస్తాము. వారిపట్ల దేవుని ప్రణాళిక ఏమైవున్నదో గమనించ గలము. మనము ప్రార్ధనాపూర్వకంగా దేవుని నడిపింపును కోరుకుంటే మనకు అపారమైన జ్ఞానము చేకూరి నిత్య జీవమునకై ఊరెడి నీటిబుగ్గగా వుందునని యేసుప్రభువు చెప్పారు (యోహాను 4:14).

పాతనిబంధన గ్రంథములో ఆదాము, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు, మోషే, యెహోషువ, దావీదు మరియు సొలొమోను, ఏలీయా మరియు ఎలీషా ప్రవక్తలు వారి జీవిత చరిత్రలను చూడగలం. క్రొత్తనిబంధన గ్రంథములో ప్రభువైన యేసుచరిత్ర, అపొస్తలుడైన పౌలు జీవితం విశదీకరించబడినది. కొడవటికంటిగారు వ్రాసిన నవలలు చదివితే దేవుని ప్రణాళికలు వారి జీవితాల్లో ఎలా వున్నాయో, మన జీవితంపట్ల ప్రభువు ప్రణాళిక ఏమై వున్నదో తెలుసుకొనవచ్చును.

మదర్ తెరీసా జీవితంపట్ల ప్రభువుకున్న ప్రణాళికేమిటో ఆమె జీవితములోని కొన్ని ఘట్టాలను చూస్తే మనకు అర్ధమ వుతుంది. మొదటగా ఆమె జన్మము, బాల్యదశ, ప్రేరణ, ఆమె కుటుంబము, భారతదేశానికి వచ్చిన విధము, భారత దేశంలో ఆమె జీవితం సాగిన విధానం, నిర్భాగ్యులకు సేవ చెయ్యమని మరో పిలుపు "పిలుపులో పిలుపు", ఆమె ఆరంభసేవలో పడిన కష్టాలు, పరిణితి చెందిన దైవసేవకు రాలిగా ఆమె సేవ, వివిధ దేశాలకు సేవ వ్యాప్తిచెందడం, ఆమెకు లభించిన బహుమతులు, చివరగా ఆమె జీవితం ద్వారా యేసుప్రభువు ప్రేమ లోకానికి తెలుపబడి మహిమ పరచబడిన విషయాలు.

మదర్ తెరీసా జీవిత చరిత్ర చదివి నేను ఎంతో ఆదరణ పొంది ఆత్మీయ అభివృద్ధి చెందాను. నేను దేవుని ఎరుగుటకు మొట్టమొదటి మెట్టు మెదర్ తెరీసా జీవితం ద్వారా అని చెప్పుటకు సంతోషిస్తున్నాను. ప్రభువైన యేసు చిత్తమును ఎరిగి తనపై ఉంచిన పనిని సంపూర్ణంగా నెరవేర్చి భూమి మీద ప్రభువును మహిమపరచింది (యోహాను 17:4).

మదర్ తెరీసా జన్మదినం ఆగష్టు 26, 1910. ఇప్పటి ఎలక్షన్ కమీషనర్‌గా వున్న నవీన్‌చావ్లాగారి ఆర్టికల్ 2007 ఆగష్టు 26న ది హిందూ దినపత్రికలో చదివాను. ఆయన మదర్ తెరీసా జీవితచరిత్రను వ్రాశారు. ఆయన కుమార్తె అయిన రుక్మిణి చావ్లాగారు Apostle of Love - The Life of Mother Theressa అనే పుస్తకాన్ని వ్రాశారు. జూలై 2001 నెలలో కొడవటికంటిగారితో మదర్ తెరీసా జీవిత విశేషాలను చెప్పినప్పుడు, అందరూ తెలుసుకునేలా వ్రాయమని ప్రోత్సహించారు. నాలుగు నెలల తరువాత దేవుని ప్రేరణతో మొదలు పెట్టాను. ఈ మధ్య యశోద హాస్పిటల్‌కి వెళ్లాను. ప్రతి అంతస్తులో మదర్ తెరీసా ఫోటో ఉంది. దాని క్రింద "గొప్ప పనులను మనము చెయ్యలేకపోవచ్చు కాని, చిన్న పనులనైనా గొప్ప ప్రేమతో చెయ్యవచ్చు" అని వ్రాసివుంది. ఇది ఆమె నమ్మిన సిద్ధాంతం. మదర్ తెరీసా అతి సామాన్యమైన జీవితాన్ని గడిపారు. కరుణ, జాలి, మంచితనాలకు దర్పణమైన త్యాగశీలంతో నిండిన జీవితం ఆమెది. ఆమె చేసిన విశిష్టమైన ప్రార్ధన ఏమిటంటే The fruit of silence is prayer, the fruit of prayer is faith, the fruit of faith is Love, the fruit of love is service, the fruit of service is Peace. ప్రార్ధన లేకుండా ఏ సేవను కూడా తలపెట్టలేము. యేసుక్రీస్తు దేవుడై వుండి కూడా తండ్రితో ప్రార్ధనలో గడిపినట్లు చూస్తాము. ప్రార్ధన ద్వారా మదర్ తెరీసా దేవుని చేరుకుని ఆయన ద్వారా శక్తిని, ఆయన చూపించే మార్గాన్ని, ప్రేమను పొందగోరేది. ప్రార్ధన ద్వారా ఆయన ప్రసాదించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలియజేసేది. ఎవరి మతం ఏదైనా వారి పూర్ణహృదయంతో దేవుడిని ప్రార్ధించాలి అని చెప్పేది. ఆమె మానవులందరి గురించి ప్రార్ధించేది. మరి ముఖ్యంగా పేదవారి కొరకు. ఎందుకంటే వారికే గదా దేవుని సహాయం కావల్సింది. ప్రార్ధనలో మునిగిన మదర్ తెరీసాకు ఆనందం, సంతోషాలు కలిగి విశ్వాసానికి దారితీసేవి. మదర్ తెరీసా జీవితం దేవునికి

పూర్తిగా సమర్పించబడిన జీవితం సజీవయాగమైన జీవితం. ఆ విశ్వాసంతోనే చిన్నవయస్సులో ఇంటిని, తన వారి నందరిని వదలి దూర ప్రాంతాలకి వచ్చి ఎన్నో కష్టాలు, బాధలు అను భవించడానికి దోహదపడింది. ఈ దృఢ విశ్వాసం తోనే ఆమె తాను కన్న కలలను హృదయ పూర్వకంగా నెరవేర్చగలిగింది. ఆమె ఎప్పుడు నిరుత్సాహ పడలేదు. తన పనిని మధ్యలో వదలి వేయలేదు. అటువంటి విశ్వాసంతోనే ఆమె ఒక సంస్థను ప్రారంభించి పెద్దదిగా అగుటకు దోహదపడింది. తానొక్కతే కలకత్తా మురికి వాడలో ప్రారంభించిన సేవ ప్రపంచ వ్యాప్తి చెందిన సంస్థగా ఎదిగిందంటే అది ఆమెకు దేవుని యెడల వున్న అచంచల విశ్వాసమే.

పరిశుద్ధుడైన పౌలు 1కొరింధి.13వ అధ్యాయంలో చెప్పినట్లు ప్రేమ అన్నిటికంటే గొప్పది. ప్రేమాస్వరూపియైన దేవుని స్వరూపమందు నిర్మించబడినవారు ఆయన ప్రేమను అద్దమువలె ప్రతిఫలింపజేయువారి యెడల ఆయన ఆనం దించును. తాను చూచిన తన సహోదరుని ప్రేమించనివాడు తాను చూడని దేవుని ప్రేమించలేడు (1యోహాను 4:20,21, 5:12). మన కొరకు ప్రేమ కొనబడింది. దానికి మూల్యం ప్రభువైన యేసు ద్వారా చెల్లించబడింది. అడిగిన వారికి అది దొరుకుతుంది. ఇతరుల అవసరమును, శ్రమలను గుర్తించే కన్నులను దేవుడు మనకిచ్చాడు. మేలు చేసే చేతులను ఇచ్చాడు. అన్నిటికంటే ప్రేమతో పొర్లిపారే హృదయాన్ని మనకిచ్చాడు. మదర్ తెరీసా పరిచర్య అంతా ప్రేమతో కూడి నది. ఆమె తీసుకున్న ప్రతి నిర్ణయమూ దేవునిపై ఆమెకున్న ప్రేమ వలననే. ఆమె ప్రతి పేదవారిని ప్రేమించేది. ఆమె దృష్టిలో పేదవారు దేవునిలో అంతర్భాగమే. ఎవరు ఏ తప్పు చేసినా ఎవరికీ తీర్పు తీర్చలేదు. క్షమాపణ, శాంతియుత ప్రేమాయుతమైన దారిలో నడిచిన జీవితం ఆమెది. ఆమె కల ప్రేమతో కూడిన కల, పరిశుద్ధమైన హృదయంతో ప్రేమ కొరకు జీవించినందున మదర్ తెరీసా జయకేతనం చేసింది. పేదలకు సేవ చేయునప్పుడు సంతోషంతో, హృదయంలో ఆనందం విలసిల్లేటట్లు అనుభవం పొందేది. పేదలకు సేవచేసే అవకాశాన్నిచ్చిన యేసుప్రభువుకు కృతజ్ఞతలు తెలియజేసేది. ఆమె జీవితం సేవామయమైన నిస్వార్థ జీవితం. ఏనాడూ ఎటువంటి ప్రతిఫలాన్ని కోరు కోకుండా, తాను చేసేదంతా శ్రమలనుభవించి యేసయ్యకే చేస్తున్నట్లు సంతోషించేది. కొన్ని లక్షల డబ్బు ఇచ్చినా చేయలేని సేవ, యేసు ప్రేమ కొరకై చేస్తున్నాను అనేది. సేవ చేయుట ద్వారా డబ్బునుగాని, ఖ్యాతినిగాని ఆశించలేదు. దేవుని చిత్తాను సారము పేదలకు సేవ చేసే భాగ్యం ఇవ్వబడిందని అందువల్ల తన జీవితం ఒక అందమైన ఆనందమయమైన జీవితమని చెప్పేది.

ప్రపంచమంతటా పేదరికం, ఆకలితో జీవిస్తూ అందు లోనే మరణిస్తున్న అసంఖ్యాకుల కోసం నిత్యం ఆమె జరిపిన కృషి ఎందరికో ఆమె అడుగుజాడల్లో నడిచేందుకు ప్రేరణ కలిగించింది. మదర్ తెరీసా ప్రతిరోజూ తొమ్మిదివేలమందికి వంట చేయించే వారు. ఏ రోజైనా వంట చేయలేదంటే తొమ్మిది వేలమంది తినలేదన్నమాటే. ఒకరోజు నూతన వధూవరుల జంట మదర్ తెరీసాకు పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చినప్పుడు ఎందుకు ఇస్తున్నారని అడిగితే, వాళ్ళేం చెప్పారంటే “రెండు రోజుల క్రితమే మా వివాహమయ్యింది. వివాహానికి ముందే మేము తీసుకున్న నిర్ణయమేమంటే వివాహ విందు లేకుండా, ఆ డబ్బుతో పేదవారికి భోజనం పెట్టాలని నిర్ణయించుకున్నాం” అని చెప్పారు. ఎందుకలా చేస్తున్నారని మదర్ అడిగితే వారి సమాధానం ఏమంటే “మేమిద్దరం ఒకరినొకరం ప్రేమించుకున్నాం కాబట్టి మా వివాహ జీవితాన్ని త్యాగపూరితమైన ఈ చర్య ద్వారా ప్రారం భించాలనుకున్నాం” అని చెప్పారంట. వారిద్దరూ ఉన్నత మైన హిందూ కులంలో పుట్టి ఈ పేదవారి గురించి ఆలోచిం చేంత అవసరంలేని వారు. ప్రభువు ప్రేమామయుడు. యేసుప్రభువు ప్రేమ అందరిలో ఉండి వ్యాపిస్తుంది గదా అనుకున్నది మదర్ తెరీసా.

**(సశేషం)**

## గమనిక

క్రైస్తవ కథలు, సాక్ష్యాలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరదమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.

# దేవుని సేవ

సమూయేలు పాలు విడిచిన తర్వాత బాలుడుగా ఉండ గానే యాజకుడైన ఏలీ యెదుట యెహోవాకు పరిచర్య చేయు చుండెను. – పరిచారకులకు బాలుడైన సమూయేలు జీవితం ఒక చక్కని మార్గమును బోధిస్తుంది.

సమూయేలు ఏలీ యెదుట యెహోవాకు ఏ విధంగా పరిచర్య చేయుచున్నాడో అదే విధంగా పరిచారకులమైన మనము కూడా మనుష్యుల యెదుట దేవునికి పరిచర్య చేయవలెను. సమూయేలు సారతో చేయబడిన ఏఫోదును ధరించుకొని యెహోవాకు పరిచర్య చేయుచుండెను. మనం కూడా దీనత్వమును ధరించుకొని పాత స్వభావమును పూర్తిగా విడిచి పెట్టవలెను.

బాలుడగు సమూయేలు ఇంకను ఎదుగుచూ యెహోవా దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లు చుండెను. మనం కూడా దేవుని పరిచర్యలో ఉన్నప్పుడు దిన దినము మనుష్యుల దయయందును, దేవుని దయ యందును వర్ధిల్లుచుండవలెను. కొందరు దేవుని పనివారు, మేము మనుష్యులను లెక్క చెయ్యము. మమ్మల్ని ఎవరేమను కున్నా పరవాలేదు. దేవుడు దయగలిగిన వాడు. మా బల హీనతలను క్షమిస్తాడు అని అనుకొనవచ్చును. మనుష్యుల దయ మాకు అవసరము లేదు అని అనుకుంటూ ఉంటారు. కాని సమూయేలు మందిరంలో పరిచర్య చేయుచు మను ష్యుల దయను, దేవుని దయను పొందాడు.

ఆ బాలుని యొక్క విధేయత దేవునిలో ఎదుగుటకు తోడ్పడింది. వాని ప్రార్ధన ధూపమువలె యెహోవా సన్నిధికి చేరినది. కనుకనే సమూయేలు దేవుని స్వరము వినగలిగాడు. బాలుడైన సమూయేలు ఏలీ యెదుట పరిచర్య చేయుచున్న దినములలో యెహోవా వాక్కు మనుష్యులకు ప్రత్యక్షమగుట తరచుగా తటస్థించుటలేదు. అలాంటి పరిస్థితుల్లో సమూ యేలును దేవుడు పిలిచాడు.

ఈ దినాలలో అందరిమీద ఆత్మ కుమ్మరించ బడుతుంది. “అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మ కుమ్మరించెదను. మీ కుమారులును, మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు. ఆ దినములలో నా దాసులు మీదను, దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను. కనుక వారు ప్రవచించెదరు” (అపొ.కార్య. 2:17,18). మరి ఇంత మంచి రక్షణ భాగ్యమును, ఆత్మను మనం కలిగి యుండి పూర్తిగా దేవునికి లోబడి పరిచర్య చేయడం మన కర్తవ్యము.

కాని కొందరు ఐహిక విచారములో పడిపోయి దేవుని సేవను స్వార్ధమునకు ఉపయోగించుకుంటున్నారు. కొందరు జీవనోపాధిని ఆధారము చేసుకొని దేవుని పని చేయడం, కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో, మరి కొందరు మంచి ఉద్దేశ్యంతో దేవుని పని ప్రారంభించి తమ మనస్సును అణచు కోలేక, శరీరాశలకు లోబడి దేవుని స్వరమును వినలేకపోవు చున్నారు. ఈ కారణాల వల్ల మనము దేవుని సేవకులముగా లోకమునకు కనిపిస్తూ ఆత్మీయంగా దేవునికి చాలా దూరంగా జీవిస్తున్నాము. ఇటువంటి దౌర్భాగ్య స్థితి నుండి బయటపడవలెనంటే మన ప్రవర్తన అంతటియందు దేవుని అధికారానికి ఒప్పుకొనవలెను. తన మనస్సును అణచుకొన లేనివాడు ప్రాకారము లేని పట్టణముతో సమానము. ప్రాకారము లేకపోతే పట్టణము పాడైపోతుంది. మనస్సును అణచు కొనలేకపోతే జీవితం పాడైపోతుంది. కనుక ప్రార్ధన ద్వారా జీవించుటకు ప్రయత్నించి ‘భళా నమ్మకమైన దాసుడా’ అని దేవునితో అనిపించుకొందాము.

**యెహోవా పనిని నిర్లక్ష్యముగా చేయువాడు శాపగ్రస్తుడు:**

ఏలీ కుమారులు యెహోవాను ఎరుగనివారై మిక్కిలి దుర్మార్గులైయుండి, ప్రత్యక్షపు గుడారపు ద్వారము వద్ద సేవచేయుటకు వచ్చిన స్త్రీలతో శయనించుట, యాజకునికి వండించుటకై పచ్చి మాంసమునే కావలెననుట వలన జనులు యెహోవాకు నైవేద్యం చేయుటయందు అసహ్య పడుటకు ఆ యౌవనులు కారణమైరి. యెహోవా వారిని

చంపదలచెను గనుక వారు వారి తండ్రియైన ఏలీ హెచ్చ రికను కూడా లెక్కచేయలేదు.

దేవుని పరిచర్యలో ఉంటున్న మనం ఈలాటి పాపాలలో ఉంటే ఆత్మీయంగా మనము దేవుని దృష్టిలో చచ్చినవారమే. మన తప్పు తెలుసుకొని దయామయుడైన దేవుని యెదుట మన పాపములను ఒప్పుకొని, విడిచిపెట్టిన యెడల తిరిగి ఆయన మనలను బ్రతికిస్తాడు. ఇహలోక కోరికలతో మనలోని జీవం దినదినం తరిగిపోతున్నప్పుడు చురుగ్గా మన ఆత్మీయ స్థితిని గమనించుకొని విరిగి నలిగిన హృదయంతో, దేవుని చెంతకు వెళ్ళిన యెడల, నీలో తరిగి పోతున్న జీవాన్ని ఆయన తిరిగి నింపి నిన్ను ఘనమైన పాత్రగా వాడుకుంటాడు.

ఏలీ యింటివారి దోషమునకు బలిచేతనైనను, నైవేద్యము చేతనైను ఎన్నటికిని ప్రాయశ్చిత్తము చేయబడదని దేవుడు సమూయేలుతో చెప్పెను. కానీ ఈ కృపాకాలములో ఎంతటి ఘోరపాపినైన క్రీస్తు రక్తములో కడిగి శుద్ధుడిని చేయుటకు ఆయన తన గాయపడిన హస్తాలను మనవైపు చాపు తున్నాడు. కనుక పరిచారకులు ప్రతిదినము వారి ప్రవర్తనను జాగ్రత్తగా గమనించుకొనవలసిన వారైయున్నారు. దేవుడు నీకిచ్చిన పనిని నమ్మకముగా చేయుటకు నీ శక్తిచాలని యెడల శక్తివంతమైన దేవుని సహాయమును నీవు మనః స్ఫూర్తిగా కోరుకొనవలెను. ఏమి తిందుమో, యేమి త్రాగు దుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించు కొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింప కుడి. ఆహారము కంటే ప్రాణమును, వస్త్రముకంటె దేహ మును గొప్పవి కావా? అని ప్రభువు అడుగుచున్నాడు. అలాగే నీవు నీతి మార్గములో దేవుని పని చేసిన యెడల సమస్తమును దేవుడు నీకు అనుగ్రహిస్తాడు.

దేవుని డబ్బును జాగ్రత్తగా ఉపయోగించవలెను. ప్రార్థనా పూర్వకముగా పనిచేయవలెను. ఏలీ కుమారులు దేవుని మందిరంలో జీవిస్తూ, దేవుని పనిలోనే ఉన్నారు. కాని వారు యెహోవాను యెరుగనివారై పాపము చేసి శాపగ్రస్తులైనారు. ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో యుద్ధము చేయుటకై యెహోవా నిబంధన మందసము మన మధ్య నుంచుకొందు మని మందసమును యుద్ధమునకు తీసుకొని వెళ్ళారు. కాని మందసము పట్టబడినది. హొఫ్నీ, ఫీనెహాసులు హతులైనారు. ఈ విషయము తెలిసిన ఏలీ పీఠము మీద నుండి వెనుకకు పడి మెడవిరిగి చనిపోయెను. ఫీనెహాసు భార్య చనిపోయినది.

చూశారా, దేవుని పనిని నిర్లక్ష్యముగా చేయుట వలన ఏలీ కుటుంబము మరణస్థితిలోనికి జారిపోయింది. దేవుని పరిచారకులమైన మనము ఈ విషయాలు చిన్ననాటి నుండి వింటూనే ఉన్నామని నిర్లక్ష్యము చేయక మన ఆత్మీయ జీవితం, మన పరిచర్య దేవునికి అంగీకార యోగ్యంగా ఉన్నదా? లేదా? అని పరీక్షించుకొందాం. మన పరిచర్య దేవునికి అంగీకారముగా ఉండవలెనని ప్రార్థిద్దాము.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లో పీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

# సమాప్తమైనది

'హన్నాకృప' పాఠకులకు, మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీకందరికి నా శుభములు. గతనెలలో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్‌ను ఆచరించారు. కాబట్టి యేసుక్రీస్తు సిలువ గురించి మరియు అది మీకును నాకును ఏమి సూచిస్తుంది, అక్కడ ఆ సిలువ మీద యేసు ప్రభువు పలికిన చివరి మాట **'సమాప్తమైనది'** అంటే ఏమిటో మీతో పంచుకుంటాను.

దాదాపు 2000 సం॥ల క్రితం యేసుక్రీస్తు మన పాపాల కోసం మరణించినప్పుడు చెల్లించబడిన మూల్యం కారణంగా మనం ఆ రోజులను పండగలుగా ఆచరిస్తాము. క్రీస్తు సిలువ మరణం మన క్షమాపణను, విమోచనను, స్వేచ్ఛను, దేవునితో మన సహవాసాన్ని కొనుగోలు చేసింది. "మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5). మన స్థానాన్ని సిలువలో యేసుప్రభువు ఆక్రమించాడు. మన పాప ఋణాన్ని ఆయన తీర్చాడు. మరియు మనం విశ్వాసం ద్వారా పశ్చాత్తాపపడి ఆయనను ప్రభువుగా స్వీకరించినప్పుడు మనం విడుదల పొందుతాము. అందుకే పౌలు ఇలా రాశాడు, "ఆయనయందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది" (కొలొస్స. 1:14). యేసు 'ఇది ముగిసింది' అని చెప్పినప్పుడు, అది నిజంగా మానవజాతి చరిత్రలో ఒక మలుపు. ఎందుకంటే ఆ సమయంలో పాతనిబంధన ముగిసింది. అది పూర్తయింది. మరియు కొత్త నిబంధన ప్రారంభమైనది. మానవ చరిత్రలో సిలువ "గొప్ప విభజన". యేసు సమాప్తమైనది అని అరిచినప్పుడు పాతనిబంధన ముగిసిందని మరియు కొత్తనిబంధన ప్రారంభమైనదని ఆయన అర్థం. యేసు భూసంబంధమైన పరిచర్య గురించి పాత నిబంధన ప్రవచనాలన్నీ నెరవేరాయి. ఆ విధంగా, తన పని పూర్తయిందని ఆయన కేకలు వేసారు. సిలువలో మన పేదరికం ముగిసింది. "తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను". దేవుని ఉగ్రత ముగిసింది. "మరియు గత కాలమందు దేవునికి దూరస్థులును, మీ దుష్క్రియల వలన మీ మనస్సులో విరోధభావము గలవారునై యుండిన మిమ్మును కూడ తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులు గాను నిలువబెట్టుటకు ఆయన మాంస యుక్తమైన దేహ మందు మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను (కొలొస్స.1:21-22). మన బాధ సమాప్త మాయెను. మన యావద్భాలో ఆయన పాలుపొందెను దేవుడు తనే వారి దేవుడై యుండి వారికి తోడై యుండును. "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెనని సింహాస నములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రకటన 21:4).

మన పాప బానిసత్వం సమాప్తమాయెను."ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి సిలువ చేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను" (కొలొస్స. 2:15). శత్రువును ఓడించి మనకు విజయాన్ని ఇచ్చాడు. ఇక ఓటమి ముగిసింది. "ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను, అధికారముకంటెను శక్తి కంటెను, ప్రభుత్వముకంటెను ఈ యుగమునందు మాత్రమే గాక, రాబోవు యుగమునందును పేరుపొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన ఈ కుడి పార్శ్వమున కూర్చుండబెట్టుకొని యున్నాడు". (ఎఫెసీ.1:20-21). మనం ఇప్పుడు ఆయనతో కూడ సమాన వారసులముగా దేవుడు చేసెను. ఆ అధికారం క్రీస్తునందు నీకు కూడ ఇవ్వబడును. కాబట్టి సహోదరీ, సహోదరులారా, పాతవి గతించెను అంటే ముగిసెను. అన్ని సమాప్తమాయెను అని యేసు సిలువలో చెప్పాడు. "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కోరింధి 5: 17). మనమందరం పైన వ్రాసిన వాటిని గ్రహించి నూతన వ్యక్తివలె జీవించులాగున దేవునికి ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

**-ఇట్లు డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**

# నా కుటుంబము



**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

---

తల్లిదండ్రులు పొరుగువారితో సమాధానంగా ఉండటం చూచిన బిడ్డలు వారి తరగతి గదులలో, ఉద్యోగం చేసే ఆఫీసుల్లో అందరితో సమాధానంగా ఉంటారు. ఇంట్లో ఉండి తమ పిల్లలతో ఇంట్లో లేడని చెప్పించే తల్లిదండ్రులు వారికి ఏ విధంగా ఉపదేశం చేసి బోధించగలరు? అది మనకు అసలు తప్పులాగా కనిపించకపోవచ్చును. కాని బిడ్డల మనసులో ఒక చెడు అలవాటుకు విత్తనమవుతుంది.

అమెరికాలో 'పాసడీనా'లో వరల్డ్ విజన్ ఆఫీసులో 'ఎవ్రీ చైల్డ్ ఈజ్ యాన్ ఎక్స్పెరిమెంట్' అని వ్రాసి ఉండటం గమనించాను. అప్పటి నుండి పిల్లలను చూసే విధంలో నాలో మార్పు వచ్చింది. ఎప్పుడూ చిర్రుబుర్రులాడే వార్డన్లు ఉండే హాస్టల్లోని పిల్లలందరూ కోపిస్టులుగా మారినట్లు ఒక సర్వేలో వెల్లడి అయింది. 'అనుకరణ' అనేది ప్రతి జీవిని మరణం వరకు వెంటాడుతూ ఉంటుంది. పునాదిలో, పసితనంలో వారు చూసినది, వినినది వారిలో నిలిచియుంటుంది.

నాకు తెలిసిన ఒక పాస్టరుగారి భార్య నిత్యము తన భర్తను అవమానపరుస్తూ హింసిస్తూ ఉంటుంది. ఆమె పెద్ద కుమార్తెకు వివాహమై అత్తవారింటికి వెళ్ళిన పదిరోజులలోనే పుట్టింటికి తిరిగి వచ్చింది. కారణం అడిగినప్పుడు "నా భర్త నన్ను ప్రేమించడు" అంది. "ప్రేమించడు అని నీకెలా తెలుసు?" అని అడిగితే, "నేను మా అమ్మలాగా ఒక్క మాట అన్నందుకే నన్ను ఇంట్లో నుండి పొమ్మన్నాడు" అంది. ఎంత దుఃఖకరమైన విషయం! మరలా ఆమె ఎక్కడా నిలువ లేకపోయింది. కారణం ఎవరు? తాను పెరిగిన కుటుంబం, పెంచిన తల్లిదండ్రులు కాదా? నా చిన్నతనంలో మూడవ తరగతి నుండే పాఠ్య పుస్తకాలలో నీతికథలు ఎక్కువగా ఉండేవి. అవి బిడ్డల వ్యక్తిత్వాన్ని అంత చిన్న వయస్సులో మంచి మలుపు తిప్పేవి. 'అది మా పనికాదు' అనే పల్లకి బోయిల కథ, 'స్థలమార్పిడి' అనే కాకి కథ... ఇప్పుడు చదువులలో సైన్సు, ఇంగ్లీషు! మమ్మి, డాడి యువకులను పెరగనివ్వడం లేదు. పెద్ద చదువులు చదివి, విమానం ఎక్కి వెళితే సంతోషించేవారు దేవుని కార్యక్రమమును నెరవేర్చ లేరు. ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నింప మంటే ఫలించకుండా కత్తిరించుకుంటూ, భూమిని నింప కుండా టవర్సులో నివసించే వారి మనోభావాలు ఎత్తులో ఉంటాయే కాని విరిగి నలిగి ఉండవు.

నేడు ఏ దుకాణానికైనా వెళ్ళండి. ఎక్కువమంది గుమస్తాలు, ఎక్కువ రద్దీగా ఉండేవి మందుల షాపులు. ఇది అభివృద్ధా? ఫలించడమా? నేల మీద నడిచే మానవుని బుద్ధికుశలత అంతస్తులో నడిచేవాని బుద్ధి కుశలత కంటే అనేకరెట్లు ఎక్కువ అని సర్వే నిరూపించింది. యంత్రాలవలె నివశించటం కంటే మనుష్యులలాగ జీవించే వారి ద్వారానే దేవుని నీతి బయలుపరచబడుతుంది. తన ఇంట్లో తన బిడ్డలతో కంటే ఎక్కువకాలము బయట నివసించే దేవుని మహాభక్తుడైనా, సువార్తికుడైనా, తన బిడ్డల మీద ఆధిక్యత కోల్పోయి వారిని తనతో పాటు పరలోకరాజ్యమునకు వారసులుగా చేయలేకపోతున్నారు.


మనం వెళ్ళి పోయేటప్పుడు ఎన్ని స్థిరాస్థులు సంపాదిం చామని కాదు గాని, మనం సంపాదించింది బిడ్డలకు ఎంత వరకు అనుభవములోకి వస్తుంది? అని తల్లిదండ్రులు గ్రహిస్తే నేడు పంచుకోవడానికి వీలు కాని ఆస్తులు పట్టణా లలో పెంట దిబ్బలుగా కనబడవు.

"యథార్థవర్తనుడగు నీతిమంతుని పిల్లలు వాని తదనం తరము ధన్యులగుదురు" సామెతలు 20:7. **(సశేషం)**

# ఈ నెల ప్రశ్న - మే-2025

## నాహోరు ఉపపత్ని పేరు ఏమిటి?

(ఆదికాండము)




మీ జవాబు (రెఫరెన్సుతో సహా) ఈ నెల 15వ తేదీలోపు 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా మాత్రమే పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో **'లక్కిడిప్'** ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 250/-లు విలువ చేసే **'అపొస్తలుడు'** అనే పుస్తకం బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం కేవలం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు (చందాదారుల పట్టికలో పేరు ఉన్నవారు) ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 15వ తేది లోపు చందా చెల్లించేవారు కూడా పాల్గొనవచ్చును. ఈ క్రింది బాక్సులో జవాబు, మీ పేరు, బుక్ సీరియల్ నంబరు వేసి ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పంపించాలి. పేరు, సీరియల్ నంబరు లేకపోతే వారి పేరు లక్కిడిప్‌లో చేర్చబడదు.

జవాబు.........................................................

పేరు.............................................................

గ్రామము................బుక్ సీరియల్ నంబరు...........

### సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

### చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (06-07-24) | 3000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (06-12-24) | 3000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| పి.వి.కెరోలిన్, గుంటూరు | (11-12-24) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| జయ, గుంటూరు | (06-03-24) | 1500 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (27-03-25) | 1000 |
| జి.మాణిక్యమ్మ అనంతపురం | (25-03-24) | 1000 |
| గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) | | 1000 |
| కె. రజిని, నరసరావుపేట | | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| జి. కమలాకర్, ఒంగోలు | (03-03-25) | 1000 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (12-03-25) | 500 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (25-12-24) | 500 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (10-11-24) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-10-24) | 500 |
| యం. విల్సన్, నెల్లూరు | (14-09-24) | 500 |
| కె. ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ లైబ్రరి, ఒంగోలు | (24-09-24) | 500 |
| కె. ఐజక్‌సుకుమార్, ఒంగోలు | (14-08-24) | 500 |
| ఆర్. దేవికుమారి, పర్చూరు | (20-05-24) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (13-12-23) | 500 |
| బి. పరంజ్యోతి, హైదరాబాద్ | (11-12-23) | 500 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (24-11-23) | 500 |
| కె. నైటింగేల్, నెల్లూరు | (11-11-23) | 500 |
| శాంతాగ్రేస్, మచిలీపట్నం | (06-01-23) | 500 |
| వి. కస్తూరి, భీమవరం | | 500 |
| పి.వి.రెడ్డి, ఒంగోలు | | 500 |
| జి. దేవదాసు, నంద్యాల | (05-04-25) | 350 |
| జి. కళావతి జాకబ్, ఒంగోలు | (03-04-25) | 350 |
| ఆర్.ఆర్.కె.పీటర్-విశాఖపట్నం | (23-03-25) | 350 |
| పి. జాన్‌బాబు-గోపాలపురం | (21-03-25) | 350 |
| ఎ. ప్రభుచరణ్-జగిత్యాల | (19-03-25) | 350 |
| పి. నీలిమారాజారత్నం, ఉయ్యూరు | (14-03-25) | 350 |
| యస్. గోపి, పార్వతిపురం | (17-12-24) | 350 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | (20-11-24) | 350 |
| బి. జయరావు, బుచ్చిరెడ్డిపాలెం | (06-11-24) | 500 |
| కె. రాబర్ట్ ప్రభాకర్, ఉదయగిరి | (03-10-24) | 350 |
| వై. జోసఫ్, భీమవరం | (04-10-24) | 350 |
| జి. క్యాథరిన్, ఒంగోలు | (08-10-24) | 350 |
| వి. రత్నమ్మ, హైదరాబాద్ | (17-10-24) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (12-09-24) | 350 |
| కె. ఉదయకుమారి, కాకుమాను | (02-08-24) | 350 |
| జె. రాజేష్, ఒంగోలు | (06-07-24) | 350 |
| సిహెచ్. శైలజ, విజయవాడ | (04-04-25) | 200 |

చిన్నపిల్లల పేజి

# మారిన శత్రువు

శనివారం సాయంత్రం స్కూల్ నుండి వచ్చి బిజీగా ఏదో వర్క్ చేసుకుంటున్న షారోన్ , రేపు ఆదివారమే కదా ఏంటి సిరీయస్‌గా వర్క్ చేసుకుంటున్నావ్? ఏదైనా ప్రాజెక్ట్ వర్క్ ఇచ్చారా? అడిగింది తల్లి. లేదు మమ్మీ, ఇది సండేస్కూల్ వర్క్ మీకు ఎవరిమీదైతే ఎక్కువ కోపం ఉంటుందో వారి చిత్రం గీసుకురమ్మంది సండేస్కూల్ టీచర్ అందుకే రేఖ బొమ్మగీస్తున్న అంది షారోన్. ఎవరీ రేఖ? అడిగింది తల్లి. రేఖ నా క్లాస్‌మేట్ కాని తనంటే నాకు చాలా కోపం. ఎప్పుడు ఏదో ఒకటి అంటూ నన్ను ఏడిపిస్తుం టుంది స్కూల్లో. నాకు తనకంటే ఎక్కువ మార్కులు వస్తున్నాయని దానికి కుళ్ళు. నేనేమి చేయకపోయినా ఏవేవో అబద్ధాలు చెప్పి టీచర్స్ దగ్గర నన్ను బ్యాడ్ చేయాలి అని ప్రయత్నిస్తుంటుంది. ఫ్రెండ్స్‌తో నా మీద చాడీలు చెప్తుంది. అందుకే నాకు రేఖ అంటే కోపం చెప్పింది షారోన్ గుక్క తిప్పుకోకుండా.

సండేస్కూల్లో ప్రతి ఒక్కరి చేతిలో ఒక చార్ట్ ఉంది. కొందరు తమ తోబుట్టువుల చిత్రాలు గీసుకువచ్చారు. టీచర్ పిల్లలు తాము తెచ్చిన చిత్రాలను ముందుగా ఏర్పాటు చేసిన టార్గెట్ బోర్డ్ మీద అంటించమన్నది. తర్వాత ప్రతి ఒక్కొరు తమ శత్రువు (తమకు కోపం ఉన్న వ్యక్తి) మీద తమ కోపం పోయే వరకు బాణాలను విసరమని చెప్పి బాణాలు (డార్ట్స్) అందు బాటులో పెట్టింది. పిల్లలందరూ తమ కోపంపోయే వరకు బాణాలు విసిరారు. శత్రువు ముక్కు, కళ్ళు గురిగా పెట్టుకొని గురి తగలగానే నిజంగా వారినే కొట్టినట్టు ఫీలౌతు, సండేస్కూల్ అయినందున ఎవరూ పైకి తిట్ట కుండా మనసులో తిట్టుకుంటూ పాత సంగతులను గుర్తు చేసుకుంటూ తమ శక్తి కొలది బాణాలు విసిరి ఇంచు మించుగా అలసిపోయారు. బాణాలు విసరడం అయిన తర్వాత టీచర్ ఎవరి చార్ట్ వారు తీసుకొని వచ్చి కూర్చొ మన్నది. అందరూ తమ చార్ట్స్ తీసుకొని వచ్చి కూర్చున్నారు.

టీచర్ పిల్లలతో అందరి కంటే ఎక్కువ బాణాలు ఎవరు వేశారు అని అడిగింది. ఎక్కువ బాణాలు వేసిన వారికి ఏదైనా బహుమతి ఇస్తారేమో అని అందరు తమ చార్ట్ మీద ఉన్న బాణాలు గుర్తులను లెక్కించి చెప్పసాగారు. టీచర్ మీ మీ చార్ట్స్ వెనుక త్రిప్పి చూడమంది. చార్ట్స్ త్రిప్పి చూసి ఆశ్చర్యపోయారు. ఎందుకంటే వారి చార్ట్స్ వెనుక యేసుప్రభువు చిత్రం ఉంది. తాము విసరిన బాణాలు యేసుకు గుచ్చుకొని ఉండడంతో అందరూ నిశబ్ధంగా కూర్చున్నారు తలలు వంచుకొని. అప్పుడు టీచర్ చిన్నగా పిల్లలూ మీరు వేసిన బాణాలు ఎవరికి గుచ్చుకున్నాయి? మీ శత్రువుకా లేక యేసయ్యకా? యేసయ్యకే కదా. అంటే మీరు ఇప్పటి దాకా బాణాలు వేసింది బాధ పెట్టింది యేసయ్యను. యేసయ్య భూమ్మీద ఉన్నప్పుడు ఏమి చెప్పాడో తెలుసా? “మిక్కిలి అల్పులైన ఈ నా సహోద రులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను” మత్తయి 25:40 అని కాబట్టి మనం ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా బాధపెడితే మనం బాధ పెడుతుంది వారిని కాదు యేసయ్యను. కాబట్టి మనం మన ఫ్రెండ్స్‌తో, తోబుట్టవులతో, తోటివారితో ఎలా వ్యవహరిస్తున్న మన్నది చాలా చాలా ప్రాముఖ్యమైనది. ఇతరులు మీతో ఎలా వ్యవహరించాలని మీరు కోరు కుంటారో మీరు వారితో అలా వ్యవహరించాలి అని వివరించింది టీచర్.


సండేస్కూల్ అయిపోయినప్పటికి తాను యేసుపై బాణాలు వేసిన సంగతి షారోన్ హృదయంలో నిలిచి పోయింది. షారోన్ ఆ తరువాత రేఖను శత్రువుగా చూడాలనుకోలేదు. రేఖ మాటలకు కోపం వచ్చినా తను బాణాలతో కొట్టిన యేసు చిత్రం గుర్తుకు వచ్చిన వెంటనే మౌనంగా ఉండి పోయేది. మొదట్లో కొంత కష్టంగా ఉన్నప్పటికి ఆ తరువాత షారోన్ రేఖను పట్టించుకోవడం మానేసింది.

సంవత్సరాంతపు పరీక్షల సమయం వచ్చేసింది. పరీక్షకి హాజరవ్వడానికి వచ్చిన షారోన్ తన హాల్‌టికెట్ మిస్ అయ్యిందని గుర్తించింది. టైం అయిపోతుంది. పిల్లలందరూ తొందర తొందరగా పరీక్ష హాల్లోకి వెళ్తున్నారు. తన హాల్‌టికెట్ ఎవరికైనా దొరికిందా అని అడుగుతున్న షారోన్‌కు సమాధానం చెప్పే పరిస్థితి లేదు, ఎవరి హడావిడిలో వాళ్ళున్నారు. హాల్‌టికెట్ దొరకాలని మనసులో ప్రార్థించసాగింది తను పరీక్ష వ్రాయడం కుదరదని అర్థమై వెనుతిరిగే క్షణంలో అకస్మత్తుగా షారోన్ ముందు ఒక హాల్ టికెట్ రెపరెపలాడింది. అది చూడగానే షారోన్ ఒక్కసారిగా ఇది నా హాల్‌టికెట్ అని అరచి సంతోషంతో తన హాల్‌టికెట్ పట్టుకొని ఉన్న చేతిని చూసి ఆశ్చర్యపోయింది ఆ చేయి రేఖది. థ్యాంక్స్ చెప్పి హాల్‌టికెట్ తీసుకొనిన తరువాత ఇద్దరూ పరీక్ష హాల్లోకి వెళ్ళారు.

పరీక్ష తరువాత వెదికినా రేఖ కనబడలేదు షారోనుకి. ఇంటికి వెళ్ళినా షారోన్ రేఖ గురించే ఆలోచించసాగింది. పరీక్ష ఎలా వ్రాశావే అన్న తల్లి మాటతో ఈ లోకంలోకి వచ్చింది షారోన్. బాగానే వ్రాశాను మమ్మీ కానీ... కానీ ఏంటి? అడిగింది తల్లి ఆతృతగా. షారోన్ పరీక్ష ముందు జరిగిన సంగతి తల్లికి వివరించి మమ్మీ రేఖకు నా హాల్ టికెట్ దొరికితే అది ఖచ్చితంగా చించేస్తుంది, దాచేస్తుంది లేదా ఇంకేదైనా చేస్తదేమో కాని ఖచ్చితంగా నాదాకా రానివ్వదు. ఎందుకంటే అన్ని విధాల తను నాకంటే ముందుండాలని కోరుకుంటుంది. అందుకు ఏమైనా చేస్తుంది అలాంటిది తనే తెచ్చి నా చేతికి ఇచ్చింది నాకు తన ప్రవర్తన అస్సలు అర్థంకావడం లేదు. రేఖ అలా ప్రవర్తించగలదని నేను ఊహించలేక పోతున్నాను మమ్మీ అన్నది షారోన్. నువ్వు దేవున్ని బట్టి రేఖను ద్వేషించడం మానేశావు కాబట్టి దేవుడు నీ శత్రువును నీకు మిత్రురాలిగా చేశాడు. కాబట్టి ఈ క్రెడిట్ అంతా యేసయ్యదే అన్నది తల్లి.

*ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా వానికి మిత్రులుగా చేయును. సామెతలు 16:7*

## బైబిల్ పద వినోదము-4 జవాబులు



**జవాబులు పంపినవారు :**

1. పి. ప్రభుకుమార్- ఒంగోలు, 2. కె. ఆదిలక్ష్మి-ఒంగోలు, 3. పి. విజయకుమారి- ఒంగోలు, 4. టి. కళావతి చార్లెస్-ఒంగోలు, 5. డి. సాల్మన్‌రాజు-నంద్యాల, 6. సత్యశైలజ-బొమ్మూరు, 7. గంటా జార్జి థామస్-దుగ్గిరాల, 8. ఉజ్జీవ రాజు-వనపర్తి, 9. శాంతకుమారి-కొత్తపేట, 10. మేరి పవిత్ర-మంచిర్యాల, 11. ఆర్.జయమ్మలాబాను-గుంతకల్లు, 12. బి. సరోజిని- గుంతకల్లు, 13. కె. యేసురత్నం-ఒంగోలు, 14. జి. ఏంజల్‌పౌలాస్- ఒంగోలు, 15. రంజిత్ సింగ్ రామానుజులు-ఒంగోలు, 16. వై. సంధ్యారాణి -ఒంగోలు, 17. క్రిస్టియానమ్మ- నందికొట్కూరు, 18. కె. ఉదయకుమారి-కాకుమాను, 19. కె. ప్రభాకర్-వెంకటగిరి.

## గమనిక

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**
**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**
**6వ లైను, క్లౌపేట, ఒంగోలు-523001**
**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

# బైబిల్ పద వినోదం - 05

## బాబెలు గోపురము

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించకూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మై | దా | న | ము | చీ | మ | ఆ | బ | భా | ప | అ | క | ట్టు | ట | శి |
| ళి | అ | ష్షూ | రు | రీ | అ | రం | గె | ష | న | ని | మి | తీ | ఆ | ఖ |
| చీ | వే | గో | షే | సె | ర్ప | భ | రా | అ | సె | సీ | దో | ను | హే | ర |
| కా | ట | పు | బ | రూ | క్ష | ము | రు | రా | జ | బా | హ | అ | తు | ము |
| ల్చు | గా | ర | ఖీ | గు | దు | పె | జ | ఏ | ళ్ళు | తా | రు | మా | రు | శ్రీ |
| ట | డు | ము | తీ | ఇ | అ | లె | ఇ | ని | ఎ | ష | ఆ | టం | క | ము |
| మే | శి | రి | ప్ర | యొ | యె | గు | టి | మ్రో | రె | షే | ల | హు | వీ | ఎ |
| లీ | షా | వీ | యా | క్తా | హో | లి | క | దు | కు | స | అ | ప | లు | కు |
| షీ | నా | రు | ణ | ను | వా | శా | లు | ఫ | అ | స | పా | రా | అ | ఓ |
| ఖి | రి | లీ | ము | శి | రీ | మ | అ | చె | ద | ర | గొ | ట్టు | ట | గీ |
| లో | జా | ఓ | అ | గ | క | క్ర | ని | త | కు | అ | గ | అ | అ | మ |
| కో | తు | ఫీ | గో | ము | ను | రా | వా | ట | లు | ఏ | బె | రు | ణ | ట్టి |
| క్తి | లు | రు | మె | ణ | సె | ప | స | ర | ప | సి | లా | ఈ | శ్రీ | కీ |
| మా | ను | ట | రు | ట్ట | రె | అ | ము | ద | యూ | మ | అ | షా | కూ | లు |
| గీ | అ | డు | సు | ప | వం | శ | ము | లు | బా | బె | లు | థ | జ | షు |

పేరు.........................గ్రామము.........................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు.........................

**'బైబిలు పద వినోదము-05'** పూర్తి చేసిన తర్వాత ఈ పేజీని ఫోటో తీసి అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకుండా పంపిస్తే, వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | |
|---|---|---|---|---|
| భాష | ఆటంకము | ఆరంభము | నిమ్రోదు | లాషా |
| షీనారు | తారుమారు | ప్రయాణము | కూషు | గెరారు |
| మైదానము | చెదరగొట్టుట | రాళ్ళు | పరక్రమశాలి | షేబ |
| ఇటికలు | బాబెలు | యెహోవా | వేటగాడు | ఓఫీరు |
| మట్టికీలు | మానుట | అర్పక్షదు | లోకోక్తి | సపారా |
| అడుసు | కట్టుట | షేలహు | ఎరెకు | మేషా |
| పట్టణము | పని | ఏబెరు | అష్షూరు | జాతులు |
| పలుకు | పెలెగు | రెసెను | గోమెరు | హేతు |
| యొక్తాను | వంశములు | శిఖరము | నివాసము | రయూ |
| సీదోను | సెబా | సెరూగు | గోపురము | కాల్చుట |